ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -10 పేజీలు - 8 వెల - 03/- మంగళవారం 5 మే 2026



| తమిళనాడు | |
|---|---|
| మొత్తం అసెంబ్లీ నియోజకవర్గాలు 234 | |
| టివికె | 108 |
| డిఎంకె | 60 |
| సిపిఎం 2 , | సిపిఐ 2 |
| కాంగ్రెస్ | 5 |
| అన్నా డిఎంకె | 47 |
| ఇతరులు | 11 |

# విజయ్ సంచలనం

2లో.

## తమిళనాట విజయ విహారం

- ద్రవిడ పార్టీలను మట్టికరిపించిన టీవీకే

-కేరళం 'హస్త'గతం

-సొంత స్థానాల్లో ఓటమి పాలైన మమతా బెనర్జీ, స్టాలిన్ గెలిచి పరువు దక్కించుకున్న విజయన్

ఎన్నికల ర్యాలీలకు అనుమతి లేదన్న ఇసి

# కమలం ప్రభంజనం



పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరిలో 'కమలం'

బెంగాల్లో భారీ మెజారిటీ సాధించిన కమలదళం

- 15 ఏళ్ల తృణమూల్ అధికారానికి తెర

| కేరళం | |
|---|---|
| మొత్తం నియోజకవర్గాలు | 140 |
| కాంగ్రెస్ | 63 |
| ఐయుఎంఎల్ | 22 |
| ఇతరులు | 17 |
| సిపిఎం | 26 |
| సిపిఐ | 08 |
| ఆర్.జె.డి | 1 |
| బిజెపి | 3 |

| పుదుచ్చేరి | |
|---|---|
| మొత్తం నియోజకవర్గాలు | 30 |
| ఎన్.ఆర్.కాంగ్రెస్ + | 18 |
| కాంగ్రెస్ | 6 |
| టివికె + | 3 |
| ఇతరులు | 3 |

| పశ్చిమ బెంగాల్ | |
|---|---|
| మొత్తం నియోజకవర్గాలు | 293 |
| టిఎంసి | 77 |
| బిజెపి | 206 |
| కాంగ్రెస్ | 2 |
| వామపక్షాలు | 2 |
| ఇతరులు | 2 |

| అస్సాం | |
|---|---|
| మొత్తం నియోజకవర్గాలు | 126 |
| బిజెపి + | 102 |
| కాంగ్రెస్ + | 21 |
| ఎఐయుడిఎఫ్ | 2 |
| ఇతరులు | 1 |



# రంగస్వామికి తిరుగలేదు

పుదుచ్చేరిలో అధికారం నిలబెట్టుకున్న ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్

టీవీకేకు 2 స్థానాలు..

ఐదోసారి సీఎం కానున్న రంగస్వామి

**న్యూఢిల్లీ, మే 04(రిపబ్లిక్ న్యూస్):** పుదుచ్చేరి ఓటర్లు మరోసారి ఎన్డీయేకే పట్టం కట్టారు. మొత్తం 30 స్థానాల్లో ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 18 సీట్లు గెలిచి అధికారాన్ని నిలబెట్టుకుంది. కూటమిలోని ఎన్ఆర్ కాంగ్రెస్‌కు 12 స్థానాలు, బీజేపీకి 4 స్థానాలు లభించాయి. ఆలిండియా ఎన్ఆర్ కాంగ్రెస్ నేత, ముఖ్యమంత్రి ఎన్.రంగస్వామి, తాను బరిలో నిలిచిన రెండు

మిగతా 2లో.

# భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు

ఐదు రాష్ట్రాల్లో చారిత్రక ఎన్నికలు

భారత ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసిన ఎన్నికలు

బెంగాల్ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి

గంగానది, బ్రహ్మపుత్రల ఆశీర్వాదమే ఈ విజయం

అధిక సంఖ్యలో ఓటర్లు పాల్గొనడం ఈ ఎన్నికల విశేషం

తమిళనాడు, కేరళ ప్రభుత్వాలకు అండగా ఉంటా

బిజెపి కార్యాలయంలో జరిగిన విజయోత్సవంలో మోడీ



**న్యూఢిల్లీ,మే 04(రిపబ్లిక్ న్యూస్):** ఇవాళ భాజపా చరిత్ర సృష్టించిందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఐదు రాష్ట్రాల ప్రజలు భారత రాజ్యాంగాన్ని గెలిపించారని అన్నారు. ఇది ప్రజలకు నిజమైన భరోసా ఇచ్చిన రోజు. బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి ప్రజలకు ధన్యవాదాలు. అని ప్రధాని అన్నారు.

మిగతా 2లో.

# మధ్యాహ్న భోజనంలో రాగిజావ

పాఠశాలల్లో మరోమూడేళ్ల కొనసాగేలా ఒప్పందం

మంత్రి లోకేశ్ సమక్షంలో విద్యాశాఖ ఒప్పందం



**అమరావతిమే 04(రిపబ్లిక్ న్యూస్):**ఏపీ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం కింద రాగిజావ పంపిణీ కార్యక్రమాన్ని మరో మూడేళ్ల పాటు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో.

# విద్యుత్ కొనుగోళ్లపై సీబీఐ విచారణ

భద్రాద్రి, యాదాద్రి ప్రాజెక్టులపై కూడా..భూముల ధరల సవరణకు ఆమోదం

ప్రతి గింజా కొంటాం..రైతులు ఆందోళన పడొద్దు

ఎన్‌డీడీబీతో మదర్‌డెయిరీ ఎంఓయూ..19 సబ్‌స్టేషన్ల వద్ద సోలార్‌ప్లాంట్లు

ప్రభుత్వ సంస్థల పన్నులు, జలమండలి నిధుల క్లియరెన్స్ కోసం ఓటీఎస్

సీఎం అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయాలు : వివరాలు వెల్లడించిన మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



**హైదరాబాద్‌మే 04(రిపబ్లిక్ న్యూస్):** విద్యుత్ కొనుగోలు, భద్రాద్రి, యాదాద్రి థర్మల్ ప్రాజెక్టుల్లో జరిగిన అక్రమాలపై విచారణ కు సంబంధించిన కమిషన్ నివేదికను సీబీఐకు అప్పగించేందుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. కేసులో ప్రధానంగా అంతర్రాష్ట్ర అంశాలు, కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలుండటం తో నిష్పాక్షిక దర్యాప్తు కోసం సీబీఐకి అప్పగించాలని నిర్ణయించినట్టు వివరించింది. జస్టిస్ మదన్ బి.లోకూర్ నేతృత్వంలోని కమిషన్ మొత్తం 114 పేజీల నివేదికను ప్రభుత్వానికి సమర్పించిందనీ, 2025 జనవరి 4న జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఆ నివేదికపై తదుపరి తీసుకోవాల్సిన చర్యలపై అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకోవాలని నిర్ణయించిందని తెలిపింది. ఆ తర్వాతనే సీబీఐకి అప్పగిస్తూ నిర్ణయం

మిగతా 2లో.

# అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవాలి

ఇకపై 24 గంటల్లోనే వాహన రిజిస్ట్రేషన్..

సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

వాహన రిజిస్ట్రేషన్ ప్రక్రియ 24 గంటల్లో పూర్తి చేసేలా కీలక నిర్ణయం

ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై సలహా మండలి ఏర్పాటు

అత్యవసర సేవలు మినహా అన్నీ ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టీకరణ

**అమరావతిమే 04(రిపబ్లిక్ న్యూస్):** రాష్ట్రంలో వాహన రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో విప్లవాత్మక మార్పులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టారు. వాహనం కొనుగోలు చేసిన చోటే రిజిస్ట్రేషన్ పూర్తిచేసేలా, వాహన డీలర్లనే అదనపు రిజిస్ట్రేషన్ అథారిటీగా గుర్తిస్తూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ విధానం ద్వారా కేవలం 24 గంటల్లోనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తి కావాలని, ప్రజలకు ఎలాంటి జాప్యం,

మిగతా 2లో.



# విజయ్ సంచలనం కమలం ప్రభంజనం

న్యూఢిల్లీ :

ఐదు రాష్ట్రాల శాసనసభలకు జరిగిన ఎన్నికల్లో ఓటర్లు విభిన్నమైన తీర్పునిచ్చారు. పశ్చిమ బెంగాల్, తమిళనాడు, కేరళం రాష్ట్రాల్లో అధికార మార్పిడిని కోరుకున్న ప్రజలు అసోం, పుదుచ్చేరిలో మాత్రం అధికార పార్టీనే మరోసారి గెలిపించారు. తమిళనాడులో టీవీకే అధినేత విజయ్ విజయబావుటా ఎగరేసి అందరినీ ఆశ్చర్యపరచగా బెంగాల్‌లో పదిహేన్నేండ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలనకు తెర పడింది. కేరళంలో యూడీఎఫ్ అధికారా న్ని హస్తగతం చేసుకుంది. తమిళనాడు శాసనసభలో మొత్తం 234 స్థానాలు ఉండగా టీవీకే 107 చోట్ల విజయం సాధించింది. అధికార డీఎంకే 74 స్థానాల కే పరిమితమైంది. అన్నా డీఎంకే- బీజేపీ కూటమి 52 స్థానాలతో సరిపెట్టు కోవాల్సి వచ్చింది. పట్టాలి మక్కల్ కచ్చి (పీఎంకే)కు నలుగు, కాంగ్రెస్‌కు ఐదు స్థానాలు దక్కా యి. సీపీఐ(ఎం), ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ (ఐయూఎంఎల్), సీపీఐ, విడుతలై చిరుతైగల్ కట్చి (వీసీకే) రెండేసి స్థానాలు గెలుచుకున్నాయి. పశ్చిమ బెంగాల్ శాసనసభలో 294 స్థానాలు ఉండగా బీజేపీ 206 స్థానాలను గెలుచుకుంది. అధికార తృణమూల్ కాంగ్రెస్ 81 స్థానాలకే పరిమితమైంది. కాంగ్రెస్, అమ్ జనతా ఉన్నయన్ పార్టీ (ఏజేయూపీ)కి రెండేసి స్థానాలు వచ్చాయి. సీపీఐ (ఎం), ఆల్ ఇండియా సెక్యులర్ ఫ్రంట్ (ఏఐఎస్‌ఎఫ్) ఒక్కో స్థానంలో విజయం సాధించాయి. కేరళంలో మొత్తం 140 స్థానాలు ఉండగా కాంగ్రెస్ 63, సీపీఐ (ఎం) 26, ఐయూఎంఎల్ 22, సీపీఐ 8, కేఈసీ 7, ఆర్ఎస్పీ 3, బీజేపీ 3 స్థానాలు గెలుచుకు న్నాయి. ఇతరులు, స్వతంత్రులు 8 స్థానాల్లో విజయం సాధించారు. అసోంలో బీజేపీ 82 స్థానాలు గెలుచుకొని మరోసారి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్ 19 స్థానాలు సాధించింది. బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ (బీఓపీఎఫ్), అసోం గణపరిషత్ చెరో పది స్థానాలు దక్కించు కున్నాయి. ఆల్ ఇండియా యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (ఏఐయూడీఎఫ్), రైజోర్‌దళ్ చెరో రెండు స్థానాలు, తృణమూ ల్ కాంగ్రెస్ ఒక స్థానం గెలుచుకున్నాయి. పుదుచ్చేరిలో ఆల్ ఇండియా ఎన్ఆర్ కాంగ్రెస్ (ఏఐఎన్ఆర్సీ) 12 స్థానాలలో విజయం సాధించింది. డీఎంకే ఐదు, బీజేపీ నాలుగు స్థానాలు గెలుపొందగా ఇతర పార్టీలు, స్వతంత్రులు 9 సీట్లలో విజయం సాధించారు.

### చరిత్ర సృష్టించిన విజయ్



తమిళనాడులో సినీ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత జోసఫ్ విజయ్ చంద్రశేఖర్ సంచలనం సృష్టించారు. తమిళ రాజకీయాలలో అసాధ్యాన్ని సుసాధ్యం చేశారు. టీవీకేను ఏర్పాటు చేసిన రెండు సంవత్సరాల రెండు నెలల వ్యవధిలోనే ఆయన అధికారాన్ని కైవసం చేసుకున్నారు. తద్వారా యావత్ దేశం దృష్టినీ ఆకర్షించారు. తమిళనాడు శాసనసభ ఎన్నికల్లో డీఎంకే విజయం సాధిస్తుందని అన్ని ఎగ్జిట్‌పోల్స్ అంచనా వేసినప్పటికీ వాటన్నింటినీ పటాపంచలు చేస్తూ అప్రతిహత విజయంతో దూసుకుపోయారు. విజయ్ ప్రభావం పెద్దగా ఉండదని, ఆయన కొన్ని ఓట్లు మాత్రమే చీలుస్తారని కొందరు అంచనా వేశారు. హంగ్ ఏర్పడితే ఆయన కింగ్‌మేకర్ అవుతారని మరికొందరు జోస్యం చెప్పారు. అయితే తమిళ ఓటర్లు మాత్రం ఉవ్వెత్తున పోలింగ్ కేంద్రాలకు తరలివచ్చి విజరుకు నీరాజనం పలికారు. పార్టీ ఆవిర్భావం తర్వాత తొలి ప్రయత్నంలోనే విజయ్ పార్టీ అధికారాన్ని చేజిక్కించుకోవడం ఇప్పుడు తీవ్ర చర్చనీ యాంశమైంది. విజరు చాలా వరకూ సామాన్యులకే పార్టీ టిక్కెట్లు కట్టబెట్టి తన ప్రత్యేకతను చాటుకున్నారు. రాజకీయ వారసత్వానికి భిన్నంగా కింది స్థాయిలో పనిచేసిన కార్యకర్తలకే ప్రాధాన్యత ఇచ్చారు. తన వద్ద మూడు దశాబ్దాలకుపైగా కారు డ్రైవరుగా పనిచేసి, ప్రస్తుతం సహాయకుడిగా కొనసాగుతున్న రాజేంద్రన్ కుమారుడు శబరినాథన్‌ను చెన్నైలోని విరుగంబాక్కం స్థానం నుంచి పోటీకి దింపి గెలిపించారు. అలాగే రోయపురం స్థానంలో ఆటో డ్రైవర్ కె.విజయ్ థాముకు టిక్కెట్ ఇవ్వగా ఆయన ఐదుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన డాక్టర్ జయకుమార్ (అన్నా డీఎంకే), మాజీమంత్రి రెహ్మాన్ ఖాన్ తనయుడు సుబైర్ ఖాన్‌లను ఓడించి విజయం సాధించారు.

### నాటి అనుచరుడే నేటి ప్రత్యర్థి



బెంగాల్‌లో ఒకప్పుడు తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి వెన్నంటి నిలిచి పార్టీ బలోపేతానికి కృషి చేసిన సువేందు అధికారి ఆ తర్వాత బీజేపీ గూటికి చేరి మమతకు కంటిలో నలుసులా మారారు. మమత ప్రభుత్వాన్ని గద్దె దించడంలో కీలక పాత్ర పోషించారు. బీజేపీ పక్షాన ఆయనే బెంగాల్ తొలి ముఖ్యమంత్రి అవుతారన్న వార్తలు వస్తున్నాయి. నందిగ్రామ్‌లో సెజ్ ఏర్పాటుకు వ్యతిరేకంగా జరిగిన పోరాటానికి సువేందు నేతృత్వం వహించారు. మమతతో కలిసి పోరాటం సాగించారు. 2011లో ఏర్పడిన తృణమూల్ ప్రభుత్వంలో ఆయన పలు శాఖలు నిర్వహించారు. పార్టీలో నెంబర్ 2గా కొనసాగారు. అయితే పార్టీలో మమత మేనల్లుడు అభిషేక్ బెనర్జీ హవా నడవడంతో సువేందు తృణమూల్‌తో అనుబంధాన్ని తెంచుకొని బీజేపీలో చేరారు. 2021లో నందిగ్రామ్‌లో సీఎం మమతా బెనర్జీని ఓడించి సంచలనం సృష్టించారు.అసెంబ్లీలో ప్రతిపక్షనేతగా ఎన్నికయ్యారు. ప్రస్తుత ఎన్నికలలో బీజేపీ విజయంలో కీలకపాత్ర పోషించారు.

### అసోంలో బీజేపీ హ్యాట్రిక్ విజయం



అసోంలో బీజేపీ ప్రభుత్వం వరుసగా మూడోసారి శాసనసభ ఎన్నికలలో విజయం సాధించింది. ఈ ఎన్నికలలో ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ కీలక పాత్ర పోషించారు. అసోంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఆయన మంత్రిగా, ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2015లో కాంగ్రెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరిన బిశ్వశర్మ అసోం గణపరిషత్, బోడోలాండ్ పీపుల్స్ ఫ్రంట్ వంటి కీలక ప్రాంతీయ పార్టీలతో పొత్తులు పెట్టుకున్నారు. తద్వారా కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లను ఏకీకృతం చేశారు. అయోధ్యలో రామాలయ నిర్మాణం, యూసీసీ అమలు వంటి నిర్ణయాలను కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను సమర్థించి హిందూ ఓట్లను సంఘటితపరిచారు. దుందుడుకు ప్రకటనలతో జాతీయవాదిగా గుర్తింపు పొందారు. తరుణ్ గొగోరు నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ అసోంను పదిహేను సంవత్సరాల పాటు పాలించింది. దీంతో అక్కడి ప్రజలలో ఆ పార్టీపై వ్యతిరేకత వ్యక్తమైంది. దానిని అవకాశంగా తీసుకున్న బిశ్వశర్మ బీజేపీ వైపు ఓటర్లను ఆకర్షించగలిగారు.

### రెండు స్థానాల్లోనూ 'విజయ్'కేతనం

టీవీకే అధినేత విజయ్ తాను పోటీ చేసిన పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాలలో జయకేతనం ఎగరేశారు. పెరంబూర్‌లో ఆయన తన సమీప ప్రత్యర్థి, డీఎంకే అభ్యర్థి ఆర్‌డీ శేఖర్‌పై గెలుపొందారు. తిరుచ్చి ఈస్ట్‌లో అదే పార్టీ అభ్యర్థి ఇరుదయరాజ్‌పై గెలుపొందారు. తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి, అన్నా డీఎంకే నేత పళనిస్వామి ఎడప్పాడి నియోజకవర్గంలో 90 వేలకు పైగా ఓట్ల మెజారిటీ సాధించారు. కాగా తెలంగాణ మాజీ గవర్నర్, బీజేపీ అభ్యర్థి తమిళసై మైలాపూర్ నియోజకవర్గంలో మూడో స్థానానికే పరిమితమయ్యారు.

### తమిళనాట కలిసొచ్చేదెవరో?

తమిళనాడులో టీవీకే అతి పెద్ద పార్టీగా అవతరించినప్పటికీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవసరమైన సంఖ్యాబలం లభించలేదు. దీంతో ప్రభుత్వ ఏర్పాటులో విజరుతో ఎవరెవరు కలిసొస్తారన్న ప్రశ్న తలెత్తుతోంది. టీవీకేకు కాంగ్రెస్, పీఎంకే, డీఎండీకే, లెఫ్ట్ పార్టీలు మద్దతు ఇవ్వవచ్చని స్థానిక మీడియా కథనాలు చెబుతున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్, డీఎండీకే, లెఫ్ట్ పార్టీలు డీఎంకే కూటమిలో ఉన్నాయి. ప్రభుత్వ ఏర్పాటులో కలసి రావాలని విజరు తండ్రి చంద్రశేఖర్ కాంగ్రెస్‌ను కోరారు.

### కేరళంలో మొదలైన కుర్చీలాట



కేరళంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయం సాధించిన వెంటనే కుర్చీలాట మొదలైంది. కాంగ్రెస్ సీనియర్ నేతలు కేసీ వేణుగోపాల్, వీడీ సతీశన్, రమేష్ చెన్నితల, శశి థరూర్ ముఖ్యమంత్రి పదవి కోసం ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటి వరకూ ఆ పదవికి యూడీఎఫ్ ఎవరి పేరునూ బయటపెట్టలేదు. 'ఎన్నికైన ఎమ్మెల్యేలు తిరువనంతపురం చేరుకొని శాసనసభాపక్ష సమావేశాన్ని నిర్వహిస్తారు. భాగస్వామ్య పక్షాలతో కూడా చర్చిస్తారు. ఆ తర్వాత యూడీఎఫ్ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు. ఏదేమైనా నిర్ణయాధికారం కాంగ్రెస్ అధిష్టానానిదే' అని పార్టీ ఎంపీ కె.సురేష్ చెప్పారు. కాగా ముఖ్యమంత్రి పదవిని ఆశిస్తున్న నేతలు నూతన ఎమ్మెల్యేల మద్దతు కూడగట్టేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేశారు.

### తమిళనాడు సీఎం స్టాలిన్ ఓటమి



తమిళనాడులోని కొలత్తూర్ శాసనసభ స్థానంలో ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ పరాజయం పాలయ్యారు. ఆయనపై టీవీకే అభ్యర్థి వీఎస్ బాలు 8,284 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. బాలుకు 76,796 ఓట్ల రాగా స్టాలిన్‌కు 68,512 ఓట్లు మాత్రమే లభించాయి.

---

### అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి

# ప్రజా సమస్యలు తెలుసుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఇబ్బందులు లేకుండా చూడాలని ఆయన అధికారులను స్పష్టంగా ఆదేశించారు. ఈ నిర్ణయంతో వాహనదారులు రిజిస్ట్రేషన్ కోసం రవాణా శాఖ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తప్పనుంది.సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్) కేంద్రం నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత వేగంగా, పారదర్శకంగా అందాలని, అందుకు అనుగుణంగా అధికారులు వినూత్న ఆలోచనలు చేయాలని దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ సేవల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగాన్ని మరింత పెంచాలని సీఎం సూచించారు. ఏఐని సమర్థంగా వాడుకునేందుకు నిపుణులతో ఒక సలహా మండలిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, రాష్ట్రంలో డ్రోన్ల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ఒక వర్క్‌షాప్ నిర్వహించాలని చెప్పారు. ముఖ్యంగా మైనింగ్ కార్యకలాపాల పర్యవేక్షణకు మధ్యప్రదేశ్ డ్రోన్ వ్యవస్థను ఎలా వినియోగిస్తుందో అధ్యయనం చేసి, ఏపీలోనూ ఆ విధానాన్ని అమలు చేయాలని సూచించారు.

రాష్ట్రంలో తీవ్రమవుతున్న ఎండలు, వడగాల్పుల నేపథ్యంలో ప్రజల ఆరోగ్య పరిరక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలని చంద్రబాబు ఆదేశించారు. ప్రజలకు అవగాహన కల్పించేందుకు 'అవేర్' సాంకేతికతను వాడుకోవాలన్నారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో వడదెబ్బ తగలకుండా మంచినీరు, మజ్జిగ, ఓఆర్ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాల్లో స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు.

రాష్ట్రంలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా, ప్రతి జిల్లా కలెక్టర్‌కు తక్షణ అవసరాల నిమిత్తం రూ.1 కోటి చొప్పున నిధులు విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలని, బోర్ల మరమ్మతులు చేపట్టాలని స్పష్టం చేశారు.

ప్రభుత్వ పథకాల అమలు తీరును, ప్రజా సమస్యలను నేరుగా తెలుసుకునేందుకు సీనియర్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. కార్యదర్శుల స్థాయి అధికారులు నెలలో 3 రోజులు, శాఖాధిపతులు (హెచ్ఓడీలు) 6 రోజులు, జిల్లా కలెక్టర్లు 8 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజలతో మమేకం కావాలన్నారు.

ప్రజాభిప్రాయ సేకరణకు కాల్ సెంటర్ ద్వారా వివరాలు సేకరించాలని సూచించారు. అత్యవసర సేవలు మినహా మిగతా అన్ని ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లోనే అందించాలని స్పష్టం చేశారు. చేపల వేట నిషేధం ముగిశాక, 'అవేర్' డేటా ఆధారంగా చేపలు సమృద్ధిగా లభించే ప్రాంతాల వివరాలను మత్స్యకారులకు తెలియజేయాలని ఆదేశించారు.

ఈ సమీక్షా సమావేశంలో సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని బలపరచిన ఎన్నికలు

మొదటిపేజీ తరువాయి

నాలుగు రాష్ట్రాలతో పాటు ఒక కేంద్రపాలిత ప్రాంతంలో ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం ప్రధాని మోదీ దిల్లీలోని భాజపా కార్యాలయానికి సంప్రదాయ పంచెకట్టుతో వచ్చారు. పశ్చిమబెంగాల్, అస్సాం అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ ఘనవిజయం సాధించడంతో పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమవారం సాయంత్రం జరిగిన విజయోత్సవ సంబరాల్లో ప్రధానమంత్రి పాల్గొన్నారు. బెంగాలీ ధోతితో విచ్చేసిన ప్రధానికి పార్టీ అగ్రనేతలు, కార్యకర్తలు పెద్దఎత్తున స్వాగతం పలికారు. 'మోదీ మోదీ' నినాదాలతో కార్తకర్తలు హోరెత్తించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ, బెంగాల్ బీజేపీ విజయంతో శ్యాంప్రసాద్ ముఖర్జీ ఆత్మకు ఉపశమనం కలిగిందన్నారు. పార్టీ కార్యకర్తల సంబరాల్లో నేనూ పాల్గొంటున్నా. బెంగాల్‌లో 93 శాతం పోలింగ్‌తో సరికొత్త రికార్డు సృష్టించారు. తమిళనాడు, కేరళలోనూ పోలింగ్ శాతం బాగా పెరిగింది. దేశంలో 20కిపైగా రాష్ట్రాల్లో భాజపా, ఎన్డీఏ ప్రభుత్వాలు ఉన్నాయి. గంగానది ప్రవహించే ఉత్తరాఖండ్ నుంచి బెంగాల్ వరకూ నెగ్గాం. గంగానది ఆశీర్వాదం వల్లే ఈ విజయాలు దక్కాయి. బ్రహ్మపుత్ర ఆశీర్వాదం వల్ల అస్సాంలోనూ హ్యాట్రిక్ సాధించాం. పుదుచ్చేరిలో 2021లో ఇచ్చిన హామీలను మేం నెరవేర్చాం. బెంగాల్‌లో గెలుపుతో శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ ఆత్మకు శాంతి లభిస్తుంది. ఇక నుంచి బెంగాల్‌లో భయాందోళనలు ఉండవని ప్రకటించారు. సుపరిపాలన అందించినందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు. తమ రాష్ట్రాలు అభివృద్ధి చెందాలంటే భాజపా ఉండాలని ప్రజలు కోరుకుంటున్నారు. భాజపా అంటేనే అభివృద్ధి.. సంక్షేమం అని మోదీ పేర్కొన్నారు.బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు అసాధారణమైన, చారిత్రక తీర్పునిచ్చారని, ఆ ఆనందం కార్యకర్తల కళ్లలో స్పష్టంగా కనిపిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బెంగాల్‌లో నూతన చరిత్రను ఆవిష్కరించిన బీజేపీ కార్యకర్తలను అభినందించారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ బాధ్యతలు చేపట్టాక ఆయన మార్గదర్శకంలో జరిగిన తొలి ఎన్నికలు ఇవంటూ ఆయనకు అభినందనలు తెలిపారు. గంగోత్రి నుంచి గంగాసాగర్ వరకూ ప్రతిచోట కమలం వికసించిందని, కామాక్ష అమ్మవారి ఆశీర్వచనం పుష్కలంగా లభించిందని చెప్పారు. అభ్యుదయ బెంగాల్ కోసం ఆయన కలలుగన్నారని, అది ఇన్నేళ్ల తర్వాత వాస్తవరూపం దాల్చిందని పేర్కొన్నారు. బెంగాల్ ప్రజలు బీజేపీకి ఒక అవకాశం ఇచ్చారని చెప్పారు. బెంగాల్‌లో మార్పుకోరుతూ పవనాలు బలంగా వీచాయని పేర్కొన్నారు. బీజేపీ అంటేనే సుపరిపాలన అనే విషయం ప్రజలకు బాగా తెలుసునని ప్రశంసించారు. స్సాంలో బీజేపీ-ఎన్డీయేను ప్రజలు మరోసారి ఆశీర్వదించారని, అభివృద్ధికి ప్రజలు బాసటగా నిలిచారని ప్రధాని కొనియాడారు. తిరుగులేని తీర్పునిచ్చిన అస్సాం ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర సర్వోతో ముఖాభివృద్ధికి భరోసాగా ఉంటామన్నారు. దశాబ్దాలుగా పార్టీ, కూటమి ఎదుగుదలకు అవిశ్రాంతంగా కృషి చేసిన బీజేపీ-ఎన్డీయే కార్యకర్తలను అభినందించారు. ముఖ్యమంత్రి ఎన్.రామస్వామి సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం టాక్ రికార్డు, సుపరిపాలనకు మరోసారి పట్టం కట్టిన పుదుచ్చేరి ప్రజలకు మోదీ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యకర్తలకు అభినందనలు చెప్పారు. కేరళలో విజయం సాధించిన యూడీఎఫ్‌కు ప్రధానమంత్రి అభినందనలు తెలిపారు. బీజేపీ-ఎన్డీయేకు ఓటు వేసిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. కేరళ ప్రగతి కోసం, వికసిత కేరళం విజన్ సాకారం కోసం తాము పనిచేస్తామని చెప్పారు. కేరళం ప్రజల అభివృద్ధి ఆకాంక్షలకు తమ మద్దతు ఎప్పటికీ ఉంటుందన్నారు. తమిళనాడులో మంచి ఫలితాలు సాధించిన విజయ్ టీవీకేను ప్రధాని అభినందించారు. ఎన్డీయేకు మద్దతుగా ఓటు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజాసమస్యలు, వారి జీవనప్రమాణాల మెరుగుదలకు తాము ఎప్పుడూ ముందుంటామని చెప్పారు. తమిళనాడు ప్రగతి, ప్రజాక్షేమానికి కట్టుబడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, కేంద్రమంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, జెపి నడ్డా, ఢిల్లీ ముఖ్యమంత్రి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ కొనుగోళ్లపై సీబీఐ విచారణ

మొదటిపేజీ తరువాయి

తీసుకున్నామని చెప్పింది. సోమవారం హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై పలు విషయాలపై చర్చించింది. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రు లు వాకిటి శ్రీహరి, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌తో కలిసి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాబినెట్ నిర్ణయాలను వెల్లడించారు.రాష్ట్రంలోని భూముల ధరలను సవరించాలనీ, వాస్తవ ధరలతో పోలిస్తే భారీగా హెచ్చు తగ్గులున్న భూములను క్రమబద్ధీకరించాలని క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ప్రభుత్వ అవసరాల కోసం తీసుకునే భూములకు చెల్లించే పరిహారం విషయంలో ప్రభుత్వం ఇచ్చే రేటుకు, మార్కెట్ రేటుకు భారీ వ్యత్యాసం ఉండటంతో సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. మార్కెట్ విలువలు రేషనలైజేషన్ చేయడానికి రిజిస్ట్రేషన్ శాఖకు అనుమతులు ఇచ్చామన్నారు. ఈ నెల 26 కల్లా శాస్త్రీయ పద్ధతిలో భూముల ధరలను సవరిస్తామని తెలిపారు. హిల్ట్ పాలసీలో దరఖాస్తు చేసుకునే వారికి కూడా ఒక అవకాశం ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామనీ, భూముల ధరలు పెరిగేలోపు దరఖాస్తు చేసుకున్న వారికి ముందుగా పది శాతం చెల్లించే వెసులుబాటు కల్పిస్తున్నామని చెప్పారు. మిగతా 90 శాతం 90 రోజుల్లో చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. అకాల వర్షాలతో పంటలను నష్టపోయిన రైతులను ఆదుకోవాలనీ, దానికి ఇన్‌చార్జ్ మంత్రులు బాధ్యత తీసుకోవాలని సీఎం ఆదేశించారని తెలిపారు. నల్లగొండ, రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సంఘాన్ని(మదర్ డెయిరీ) నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డుకు అప్పగించే ఎంవోయూకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిందనీ, పాలు, పాల ఉత్పత్తులకు సంబంధించి డైరీ ప్లాంట్ నిర్వహణ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ ఎన్‌డీడీబీ చూసుకుంటుందని చెప్పారు. ఉమ్మడి జిల్లాల పరిధిలోని 19 సబ్‌స్టేషన్ల పక్కనున్న ప్రభుత్వ భూముల్లో 20 మెగావాట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేసే సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు.

## మధ్యాహ్న భోజనంలో రాగిజావ

మొదటిపేజీ తరువాయి

నిర్ణయించింది. ఈ మేరకు విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ సమక్షంలో శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్‌తో విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది. 2026-29 కాలానికి ఈ కార్యక్రమం కొనసాగనుంది. ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు అన్ని తరగతుల విద్యార్థులకు సన్నబియ్యంతో పాటు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా కూటమి ప్రభుత్వం అందిస్తోంది. మెనూలో మార్పులు చేసి ఎక్కువ మంది విద్యార్థులకు రుచికరమైన, శుచిగా భోజనం అందించేందుకు మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక పర్యవేక్షణ వహిస్తున్నారు. శ్రీ సత్యసాయి సేవా ట్రస్ట్ సహకారంతో రాగిజావ పంపిణీ కార్యక్రమం మార్చి 2023లో ప్రారంభమైంది. ఈ ఏడాది ఏప్రిల్‌తో కాలపరిమితి ముగిసింది. విద్యార్థులకు అదనపు పోషకాహారం అందించే ఉద్దేశంతో మరో మూడేళ్లు కొనసాగించాలని విద్యాశాఖ ఎంవోయూ కుదుర్చుకుంది.

## రంగస్వామి కి తిరుగలేదు

మొదటిపేజీ తరువాయి

స్థానాల నుంచీ విజయం సాధించారు. ఆయన తట్టంచవడి నియోజకవర్గం నుంచి తన సమీప ప్రత్యర్థి నెయ్యం మక్కల్ కళగం అభ్యర్థి ఈ. వినాయగంపై 4,441 ఓట్ల తేడాతో, మనగలం నియోజకవర్గం నుంచి డీఎంకే అభ్యర్థి ఎస్ రంగన్‌పై 7050 ఓట్ల తేడాతో గెలుపొందారు. 2021 ఎన్నికల్లోనూ ఆయన యానాం, తట్టంచవడి స్థానాల నుంచి పోటీ చేశారు. అప్పట్లోనూ రెండుచోట్లా గెలిచారు. అయితే యానాం సీటును వదులుకొని, తట్టంచవడిని అట్టిపెట్టుకున్నారు. కాగా 30 స్థానాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని సెక్యులర్ ప్రొగ్రెసివ్ అలయెన్స్ 6 స్థానాలు గెలుచుకుంది. ఈ కూటమిలో కాంగ్రెస్‌కు ఒక స్థానం, డీఎంకేకు ఐదు స్థానాలు దక్కాయి. ఇక విజయ్ పార్టీ టీవీకే రెండు స్థానాలు గెలుచుకోవడం విశేషం. అన్నాడీఎంకే, ఎల్‌జీకే, నెయ్యం మక్కల్ కళగమ్ ఒక్కో స్థానంలో, ఇతరులు మూడు స్థానాల్లో గెలుపొందారు. రంగస్వామి క్యాబినెట్‌లోని మంత్రులు తిరుమురుగన్ (కారైకాల్ నార్త్), వీపీ శివకొలుందు (లాస్పేట్) గెలుపొందారు. గత ఎన్నికల్లో ఎన్ఆర్ కాంగ్రెస్ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి సరిగ్గా సాధారణ మెజారిటీ అయిన 16 స్థానాలను సాధించింది. ఇందులో ఎన్ఆర్ కాంగ్రెస్‌కు 10 స్థానాలు, బీజేపీకి 6 స్థానాలు దక్కాయి. అప్పట్లో డీఎంకేకు 6, కాంగ్రెస్‌కు 2 సీట్లు, ఇతరులకు 6 సీట్లు లభించాయి. ఈసారి రంగస్వామియే ముఖ్యమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే నాలుగుసార్లు (2001-2006, 2006-2008, 2011-16, 2021-26) ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పుదుచ్చేరిలో సొంత పార్టీ పెట్టిన మూడు నెలల్లోనే ఆయన ముఖ్యమంత్రి అయ్యారు.

# ఫిర్యాదులపై చట్టపరమైన చర్యలు

## బాధితులకు న్యాయం చేస్తాం: ఎస్పీ విక్రాంత్ పాటిల్

**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో 111 వినతులు స్వీకరణ - వేగవంతమైన పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు**

**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)**
జిల్లాలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు చట్టపరమైన న్యాయం చేస్తామని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ తెలిపారు. సోమవారం కర్నూలు కొత్తపేటలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని ఎస్పీ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల ఫిర్యాదులను స్వీకరించి, బాధితులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను వివరంగా తెలుసుకున్నారు. కార్యక్రమానికి మొత్తం 111 ఫిర్యాదులు అందాయి.

**ప్రధాన ఫిర్యాదులు ఇలా ఉన్నాయి:**
ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించి రూ. 2.5 లక్షలు మోసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని నిడ్జూర్ గ్రామానికి చెందిన వ్యక్తి ఫిర్యాదు.
డబ్బుల కోసం హనీట్రాప్‌కు గురిచేసిన వారిపై చర్యలు కోరుతూ ఆటోనగర్‌కు చెందిన వ్యక్తి వినతి.





వ్యవసాయ భూమి ఆక్రమణ, ఫోర్జరీ సంతకాల ద్వారా మోసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని ఇంజనీర్స్ కాలనీ నివాసి ఫిర్యాదు.
బ్రెయిన్ స్ట్రోక్‌తో తల్లి మృతి అనంతరం తండ్రి గల్లంతైన ఘటనపై అనుమానితులపై దర్యాప్తు చేసి ఆచూకీ తెలియజేయాలని ఆరోరా నగర్‌కు చెందిన వ్యక్తి విజ్ఞప్తి.
వాణిజ్య నగర్ సొసైటీలో స్థలం ఆక్రమణ చేసి నిర్మాణం చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని జమ్మిచెట్టు వీధి నివాసి ఫిర్యాదు.
అందిన అన్ని ఫిర్యాదులపై చట్ట ప్రకారం సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు పోలీసు అధికారులను ఆదేశించినట్లు ఎస్పీ తెలిపారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) హుస్సేన్ పీరా, సీఐలు శివశంకర్, రామయ్య నాయుడు, రామాంజులు తదితరులు పాల్గొన్నారు.

# దేవనకొండ ప్రజలకు శుభవార్త

## : ఆస్తి పన్నుపై 5% రాయితీ :-పంచాయతీ కార్యదర్శి రాముడు యాదవ్

**దేవనకొండ, మే 4 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ గ్రామ ప్రజలకు పంచాయతీ కార్యదర్శి రాముడు యాదవ్ శుభవార్త అందించారు. గ్రామంలో ఆస్తి పన్ను చెల్లింపులపై ప్రత్యేక రాయితీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజలకు ఆర్థికంగా కొంత ఊరట కలిగించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ రాయితీ పథకం ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. మే 1 నుంచి మే 31 వరకు ఆస్తి పన్నులు చెల్లించే వారికి 5 శాతం రాయితీ వర్తిస్తుందని స్పష్టం చేశారు. గడువులోపు చెల్లింపులు పూర్తి చేయాలనిసూచించారు.
గడువు అనంతరంఈరాయితీ వర్తించదని అధికారులు హెచ్చరించారు. కాబట్టి ప్రజలు ఆలస్యం చేయకుండా ముందుగానే పన్నులు చెల్లించాలని కోరారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పంచాయతీ అధికారులు విజ్ఞప్తి చేశారు. సమయపాలన పాటించడం ద్వారా అదనపు ప్రయోజనం పొందవచ్చనితెలిపారు. సమయానికి పన్నులు చెల్లించడం ప్రతి పౌరుడి బాధ్యత అని రాముడు యాదవ్ గుర్తు చేశారు. గ్రామాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యం




అవసరమని అన్నారు. పంచాయతీకి వచ్చే ఆదాయం గ్రామ అభివృద్ధి పనులకు కీలకమని వివరించారు. పన్నుల వసూళ్లు పెరిగితే అభివృద్ధి వేగవంతం అవుతుందని తెలిపారు.
ఈ నిధులతో రహదారులు, డ్రైనేజీలు,తాగునీటి సదుపాయాలు మెరుగుపరచవచ్చని చెప్పారు. గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఇది దోహదపడుతుందనిఅన్నారు. శుభ్రతకార్యక్రమాలను మెరుగుపరచడంలో కూడా పన్నుల వసూళ్లు ముఖ్య పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య రక్షణకు ఇది అవసరమనితెలిపారు. ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా అందించడానికి పన్నులు కీలకమని స్పష్టం చేశారు. ప్రజలు సహకరిస్తే సేవలు మెరుగుపడతాయని అన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ పన్నులు చెల్లించాలని ఆయన కోరారు. గ్రామాభివృద్ధి అందరి చేతుల్లోనే ఉందని తెలిపారు.
పన్నులు చెల్లించడం ద్వారా గ్రామానికి మేలు జరుగుతుందని చెప్పారు. ప్రజల చైతన్యం అభివృద్ధికి బలంగా నిలుస్తుందని వివరించారు. పంచాయతీ ఆదాయం పెరిగితే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టవచ్చని తెలిపారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. గ్రామ ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సమయానికి చెల్లింపులు చేయడం ద్వారా రాయితీ పొందవచ్చని గుర్తుచేశారు.
దేవనకొండ గ్రామ అభివృద్ధికి అందరూ కలిసి సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. మే 31లోపు పన్నులు చెల్లించి 5 శాతం రాయితీ పొందాలని చివరిగా కోరారు.

# కేరళలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ విజయంపై హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ శ్రేణులు

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)**
ఈరోజు వెలువడిన ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కేరళలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని యూడీఎఫ్ (యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్) ఘన విజయం సాధించడం పట్ల కర్నూలు జిల్లా కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.
సోమవారం కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు అడ్వకేట్ క్రాంతి నాయుడు బోయ సూచన మేరకు, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ జిలాని భాష ఆధ్వర్యంలో ఈ విజయాన్ని ఘనంగా జరుపుకున్నారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచుతూ ఆనందోత్సాహాలు వ్యక్తం చేశారు.




ఈ సందర్భంగా షేక్ జిలాని భాష మాట్లాడుతూ, కేరళలో యూడీఎఫ్ విజయం కాంగ్రెస్ పార్టీపై ప్రజల విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో గెలుపోటములు సహజమని, భవిష్యత్ ఎన్నికల్లో ప్రజలకు మరింత చేరువ కావడానికి యువ నాయకుడు రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత కృషి చేస్తుందని తెలిపారు. అలాగే బీజేపీ పతనం ప్రారంభమైందని అన్నారు.
ఈ కార్యక్రమంలో కర్నూలు మాజీ డీసీసీ అధ్యక్షుడు కే. బాబురావు, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు బి. బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ ఎన్.సి. బజారన్న, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డి.వి. సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు శ్రీమతి మీసాల సుమలత, ఐఎన్‌టీయూసీ సిటీ అధ్యక్షుడు రేపల్లె ప్రతాప్, 48వ వార్డు ఇన్‌చార్జ్ షేక్ షబ్బీర్ తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల సాధికారతకు మరో ముందడుగు

## ఉచిత 3 వీలర్ బైకుల పంపిణీ

**సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కోడుమూరు నియోజకవర్గంలో లబ్ధిదారులకు బైకుల పంపిణీ - స్వయం ఉపాధికి దోహదం**





**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)** వికలాంగుల సాధికారత కోసం కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోసారి రుజువుచేస్తూ ఉచిత 3 వీలర్ బైకుల పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయవంతంగా అమలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా కోడుమూరు నియోజకవర్గ పరిధిలోని పలువురు వికలాంగ లబ్ధిదారులు ఉచిత 3 వీలర్ బైకులు అందుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ బైకులు తమ జీవనోపాధికి తోడ్పడటమే కాకుండా స్వయం ఆధారిత జీవనానికి దారితీస్తాయని వారు తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, కేడీసీసీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల వల్ల వికలాంగుల జీవన ప్రమాణాలు మెరుగవుతున్నాయని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు.

# వైద్య ఆరోగ్య శాఖ మంత్రిదామోదర్ రాజనర్సింహా ను కలసిన బొమ్మరెడ్డిగూడెం గ్రామపంచాయతీ పాలకవర్గం



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మే 4( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ గారికి సోమవారం నాడు సంగారెడ్డి లో వారి స్వగృహంలో మంత్రి గారికీ శాలువాతో సత్కరించి అనంతరం వివిధ అభివృద్ధి పనులకు సంబంధించిన వినతి పత్రాన్ని మంత్రిగారికి అందజేశారు మంత్రిగారు సానుకులంగా స్పందించి బొమ్మ రెడ్డి గూడెంకు కు కోరిన అభివృద్ధి పనులను మంజూరు చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో బొమ్మరెడ్డి గూడెం గ్రామ సర్పంచ్ జైపాల్ నాయక్ ఉపసర్పంచ్ రజిని గోపాల్,ఆత్మ కమిటీ డైరెక్టర్ రాములు నాయక్ వార్డు సభ్యులు వడిత్య సుభాష్ నిలబాయి రాజు, మేనకా గణేష్, శారద బాబూలాల్, స్రవంతి గణపతి, విశ్రాంత బిహెచ్ఎల్ ఉద్యోగులు మూడ్ తారసింగ్, శంకర్ నాయక్, శివాజీ నాయక్, సంతోష్,ముదిరాజ్ సంఘం నాయకులు బొమ్మరాజు నర్సింలు, ఆంజనేయులు, అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మొగులయ్య, ప్రవీణ్,రవి,లు పాల్గొన్నారు

# అంగన్వాడి టీచర్ గా పని చేస్తూ చనిపోయిన హేమావతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి..

**హైమావతి కుటుంబానికి ఆర్థిక సహాయం ఐదు లక్షలు ప్రభుత్వం ఇవ్వాలి**

**ఏఐటీయూసీ డిమాండ్..**

**దేవనకొండ,4 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
అనారోగ్యంతో మృతి చెందిన అంగన్వాడి టీచర్ హైమావతి కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని ఏపీ అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి లలితమ్మ, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షుడు కృష్ణమూర్తి డిమాండ్ చేశారు. సోమవారం పాత్రికేయులతో వారు మాట్లాడుతూ.. దేవనకొండ మండలం కరివేముల గ్రామంలో అంగన్వాడీ టీచరు గా పనిచేస్తున్న హైమావతి (వయసు 38 సంవత్సరాలు ) 2/5/2026 వ తేదీన శనివారం ఉదయం అంగన్వాడి సెంటర్ లో తీవ్ర అస్వస్థతకు గురి కావడం జరిగిందన్నారు. కుటుంబ సభ్యులు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగిందని నిన్న రాత్రి 3:00 గంటల సమయంలో చికిత్స పొందుతూ కోలుకోలేక మరణించడం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. మృతి చెందిన హైమావతికి భర్త ఇద్దరు పిల్లలు ఉన్నారని, ఐసీడీఎస్ అధికారులు మట్టి ఖర్చులకు తక్షణ సాయం 15000 రూపాయలు అందించాలని, గ్రాట్యుటీ అమలు చేయాలని, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, అంగన్వాడీలపై ప్రభుత్వం పనిభారం తగ్గించాలని, అధికారుల వేధింపులు ఆపాలని, అధికారులు పెట్టే వివిధ ఇబ్బందుల వలన మానసిక ఒత్తిడికి గురై పని భారం తట్టుకోలేక తీవ్ర మనస్థాపాన్ని గురవుతున్నారని తక్షణమే హైమావతి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈసందర్భంగా హైమావతి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు



# మూడు రాష్ట్ర లలో బీజేపీ ఘనవిజయం.

**హర్షం వ్యక్తం చేసిన బీజేపీ నేత ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు**

**కల్లూరు ప్రతినిధి, మే 4 (రిపబ్లిక్ న్యూస్)**
హిందుత్వాన్ని హననం చేస్తూ, ఎందరో హిందువుల మానప్రాణాలు తీసిన TMC అరాచక పాలనను అంతం చేస్తూ పశ్చిమ బెంగాల్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారు. ఇక్కడి విజయం దేశ భద్రతకు కూడా చాలా అవసరం, బంగ్లాదేశ్ నుండి నేటితో అక్రమ చొరబాట్లు ఉండవ్ అని ఆంధ్రప్రదేశ్ బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చామకూర వీరప్ప అన్నారు, అలాగే అస్సాంలో మన డబుల్ ఇంజిన్ సర్కార్‌పై మళ్ళీ నమ్మకం తో . Narendra Modi గారి నాయకత్వంలో దేశం సురక్షితంగా, సమృద్ధిగా ఉందని ఈ ఫలితాలు నిరూపించాయి. 70 సంవత్సరాల నుంచి ఓటింగ్ వెయ్యని పశ్చిమబెంగాల్ ఓటర్లు భారత ప్రధాని నరేంద్ర మోడీ పశ్చిమబెంగాల్ నాయకుడు సురేంద్ర అధికారి మీ ప్రాణాలకు మేము రక్షణ అని స్పష్టమైన హామీ ఇవ్వడంతో ప్రజలు స్వచ్ఛందంగా వచ్చి 93% ఓటు నమోదు చేసుకోవడం భారత ప్రధాని నరేంద్ర మోడీ విశ్వా నమ్మ కార్యకర్తల కష్టానికి దక్కిన ఫలితమిది. అలుపెరుగని పోరాటం చేసిన బీజేపీ కార్యకర్తలకు నా శుభాకాంక్షలు. బీజేపీ కార్యకర్తల కష్టానికి ఫలితం దక్కింది అని గర్వంగా ఉంది అని బీజేపీ నేత ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు చామకూర వీరప్ప అన్నారు



# దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లు తప్పనిసరి

**స్వచ్ఛత పాటించకపోతే జరిమానాలు, ట్రేడ్ లైసెన్స్ రద్దు -100% చెత్త సేకరణపై కట్టుదిట్టమైన చర్యలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)**
నగరంలోని అన్ని వాణిజ్య దుకాణాల వద్ద తప్పనిసరిగా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ఆదేశించారు. స్వచ్ఛతకు సహకరించని దుకాణాలపై జరిమానాలు విధించడమే కాకుండా ట్రేడ్ లైసెన్స్‌లను కూడా రద్దు చేస్తామని హెచ్చరించారు. సోమవారం ఉదయం 2వ శానిటేషన్ డివిజన్‌లో కమిషనర్ మస్టర్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కుమ్మరి గేరి, గడియారం ఆసుపత్రి పరిసరాలు, పెద్ద మార్కెట్, జమ్మిచెట్టు, జొహరపురం, గాంధీనగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. పలు దుకాణాల వద్ద డస్ట్‌బిన్‌లు లేకపోవడం, చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల పరిసరాలు అపరిశుభ్రంగా మారడంపై కమిషనర్ అసహనం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య సిబ్బంది పరిశుభ్రతపై మరింత కట్టుదిట్టంగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ప్రతి దుకాణం వద్ద డస్ట్‌బిన్ ఏర్పాటు చేసి, 100 శాతం చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మార్కెట్ల వద్ద ఏర్పాటు చేసిన ట్రాక్టర్ ట్రాలీలను వ్యాపారులు సమర్థవంతంగా వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. అలాగే వినాయక ఘాట్ వద్ద ఉన్న కేసి కెనాల్‌ను పరిశీలించి,



గ్యాంగ్ వర్క్ ద్వారా వెంటనే శుభ్రపరిచే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. అక్కడ అల్పాహారం చేస్తున్న ప్రజలతో మాట్లాడి ఆహార నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. ఆహార నాణ్యత సరిగా లేదని ఫిర్యాదులు రావడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు. భోజనశాల నిర్వహకులతో ఫోన్‌లో మాట్లాడి రుచికరంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వంటలు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ ఎం. రఘు, శానిటేషన్ ఇన్స్పెక్టర్లు ఆర్. రాజు, నాగేశ్వరరావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.





# హజ్ కు బయలుదేరిన185 మంది ఏపీ యాత్రికులు

**హైదరాబాద్ హజ్ క్యాంపు వద్ద వీడ్కోలు పలికిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ వ్యవహారాల సలహాదారుడు ఎంఏ షరీఫ్**

**ఆధునిక వసతులు కల్పించిన ప్రభుత్వానికి హాజీల కృతజ్ఞతలు**

**అమరావతి, మే 04( రిపబ్లిక్ న్యూస్) :**
హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం శంషాబాద్ విమానాశ్రయం నుండి 185 మంది ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన యాత్రికులు హజ్ యాత్రకు సోమవారం బయలుదేరి వెళ్లారు. విడిది కేంద్రం నుంచి శంషాబాద్ విమానాశ్రయానికి బయలుదేరిన హాజీల తరలింపు వాహనాలను మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్, మైనారిటీ వ్యవహారాల ప్రభుత్వ సలహాదారుడు యమ్ఏ షరీఫ్, మైనారిటీ శాఖ కార్యదర్శి సిహెచ్ శ్రీధర్, హజ్ కమిటీ చైర్మన్ హసన్ భాష, సభ్యులు, సీఈఓ గౌస్ పీర్ తదితరులు జెండా ఊపి ప్రారంభించారు. సోమవారం తెల్లవారుజామున 5 గంటలకు మొదటి విమానం, ఆ తర్వాత రెండు విమానాల్లో మొత్తం 185 మంది యాత్రికులు హజ్ కు బయలుదేరి వెళ్లినట్లు మైనారిటీ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. శంషాబాద్ విమానాశ్రయం సమీపంలో ఏర్పాటు చేసిన వసతి విడిది కేంద్రంలో ఆధునిక సౌకర్యాలతో ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులకు కూటమి ప్రభుత్వం నేతృత్వంలో మైనారిటీ మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో భారీగా ఏర్పాట్లు జరిగాయి. ఏపీ నుంచి 1202మంది యాత్రికులు హజ్ కు వెళ్లేందుకు హైదరాబాద్ ఎంబార్కేషన్ కేంద్రం ఎంపిక చేసుకోవడం జరిగిందని మంత్రి ఫరూక్ తెలిపారు. వీరందరూ ఈనెల 21వ తేదీ వరకు దశలు వారిగా శంషాబాద్ విమానాశ్రయం నుంచి బయలుదేరి వెళ్లడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రాష్ట్ర హజ్ యాత్రికులకు ఇతర రాష్ట్రాలలోని ఎంబార్కేషన్ కేంద్రాల వద్ద ప్రత్యేకంగా విడిది వసతి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విడిది, భోజన, ప్రార్థన వసతులతో పాటు వైద్య శిబిరాలు, కరెన్సీ మార్పిడి, వీసా పత్రాల పరిశీలన, బోర్డింగ్ పాసుల జారీ తదితర అంశాలపై ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం ద్వారా వారికి ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి విశదీకరించే ఏర్పాట్లు, సహాయ సహకారాల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు.గత నెల 18,19 వ తేదీలలో విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం గన్నవరం విమానాశ్రయం నుంచి పవిత్ర హజ్ యాత్రకు 333 మంది యాత్రికులు వెళ్లిన విషయం తెలిసిందే. హైదరాబాద్ ఏంబార్కేషన్ కేంద్రం సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వసతి విడిది సౌకర్యాలు, పర్యవేక్షణ ఏర్పాట్లు పకడ్బందీగా, ఘనంగా జరిగాయని హజ్ యాత్రకు వెళ్తున్న హాజీలు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.



# కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో క్లిష్ట శస్త్రచికిత్స విజయవంతం

**75 ఏళ్ల వృద్ధురాలికి ఒకేసారి మూడు ప్రధాన శస్త్రచికిత్సలు వైద్య బృందం సమిష్టి కృషికి ప్రశంసలు**



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)**
నంద్యాల జిల్లా డోన్ ప్రాంతానికి చెందిన 75 సంవత్సరాల వృద్ధురాలు లక్ష్మీదేవికి కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో అరుదైన, క్లిష్టమైన శస్త్రచికిత్సను వైద్యులు విజయవంతంగా నిర్వహించారు. గత మూడు నెలలుగా దిగువ పొత్తికడుపు నొప్పితో బాధపడుతున్న ఆమె ఆసుపత్రి శస్త్రచికిత్స విభాగాన్ని ఆశ్రయించగా, వైద్యుల సమగ్ర పరిశీలనలో పలు ఆరోగ్య సమస్యలు బయటపడ్డాయి.
పరీక్షల్లో అపెండిక్స్‌లో మ్యూకోసీల్ ఉండటం, పరిసర ప్రాంతంలో సుమారు 2 సెం.మీ మార్పులు కనిపించడం గుర్తించారు. అదనంగా ఎడమ అండాశయంలో 13ఐ8ఐ9 సెం.మీ పరిమాణంలో పెద్ద సిస్టు ఉన్నట్లు నిర్ధారించారు.ఈ నేపథ్యంలో వైద్యులు సమగ్రంగా ఆలోచించి రైట్ హీమికోలెక్టమీ, టోటల్ అబ్డొమినల్ హిస్టరెక్టమీ, బైలాటరల్ సల్పింగో–ఓఫొరెక్టమీ వంటి మూడు ప్రధాన శస్త్రచికిత్సలను ఒకేసారి చేయాలని నిర్ణయించారు. ఏప్రిల్ 29న ఈ క్లిష్ట శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేశారు.
శస్త్రచికిత్స అనంతరం రోగి ఆరోగ్యం స్థిరంగా ఉండి, ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు.ఈ శస్త్రచికిత్సను యూనిట్–5 చీఫ్ డాక్టర్ కె. మాధవి శ్యామల, సర్జికల్ ఆంకాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. చైతన్య వాణి, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ డి.వి. చంద్ర రెడ్డి, డాక్టర్ ఎస్. శృతి సమిష్టిగా నిర్వహించారు.అనస్థీషియా విభాగం హెచ్ఓడీ డాక్టర్ సుధీర్, ప్రొఫెసర్ డాక్టర్ రామశివ నాయక్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణలత, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శివ కుమార్ కీలక సహకారం అందించారు.ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, శస్త్రచికిత్స విభాగాధిపతి డాక్టర్ పి. హరిచరణ్ వైద్య బృందాన్ని అభినందించారు.వైద్యులు, పీజీ విద్యార్థుల సమిష్టి కృషితోనే ఈ క్లిష్ట శస్త్రచికిత్స విజయవంతమైందని ఆసుపత్రి వర్గాలు వెల్లడించాయి.

# బార్ అసోసియేషన్ వరుణ్ కుమార్ రెడ్డికి ఘన నివాళి

**అనంతపురం క్రైమ్, మే 04,(రిపబ్లిక్ న్యూస్ ):**
అనంతపురం జిల్లా కోర్టు లో జూనియర్ న్యాయవాది ఎన్ వరుణ్ కుమార్ రెడ్డి ఆదివారం అనారోగ్యం కారణంగా మరణించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ వరుణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.

**వరుణ్ మరణించడం చాలా బాధాకరమైన విషయం**
ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షురాలు పద్మజ, మాజీ అధ్యక్షులు గురు ప్రసాద్ మాట్లాడుతూ వరుణ్ కుమార్ రెడ్డి న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తూ సీనియర్ న్యాయవాది గురు ప్రసాద్ కార్యాలయంలో చేరి విధులను సక్రమంగా నిర్వహిస్తుండేవారు. అందులో భాగంగా వరుణ్ చాలా సున్నితమైన మనసు కలిగిన వ్యక్తి అని ఎవరి మనసు కూడా హాని చేయని సౌమ్యుడు అని అన్నారు. వృత్తిపరంగా ఎవరితోనైనా మాట్లాడాలన్నా సున్నితంగా మాట్లాడే వారన్నారు.వరుణ్ మరణించడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు.

**వరుణ్ కుటుంబానికి బార్ అసోసియేషన్ ఎల్లవేళలా అండగా నిలుస్తుంది**
అతని లేని లోటు కన్న తల్లిదండ్రులకే కాదు, అనంతపురం బార్ అసోసియేషన్ కి తీరని లోటుగా మిగిలిందన్నారు. ఈ సమాజానికి ఎంతోమందికి న్యాయం చేయాల్సిన వ్యక్తి చాలా చిన్న వయసుకే మృతి చెందడం పట్ల తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. తల్లిదండ్రులకు ఒకే ఒక్క కుమారుడు ధర్మవరం ప్రాంతంలో వాళ్ల తల్లిదండ్రులు జీవనం సాగిస్తూ ఉన్నారు. వరుణ్ ప్రతిరోజు ధర్మవరం నుంచి అనంతపురం ప్రాక్టీస్ చేయడానికి వస్తూ .. వెళుతుండే వారన్నారు. తల్లిదండ్రులు గారాబంగా పెంచిన కుమారుడు సర్వసం అని పెంచారు కానీ ఈరోజు వాళ్ళ తల్లిదండ్రులు తల్లడిల్లి పోతున్నారన్నారు.అతని ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడు తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని చేకూర్చాలని ప్రార్థించారు. అనంతరం వరుణ్ కుటుంబానికి అనంతపురం బార్ అసోసియేషన్ ఎల్లవేళలా అండగా నిలుస్తుందన్నారు. అదేవిధంగా ఈ మధ్యకాలంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ బార్ కౌన్సిల్ ఎలక్షన్స్ లో ఐలు అభ్యర్థి అంకయ్య సత్తు పోటీ చేసి గెలుపొందడం జరిగిందన్నారు. అయితే ఆయన గెలుపుకు వరుణ్ తనవంతు కృషి చేశారని గుర్తు చేశారు. ఇలాంటి వ్యక్తి ఈరోజు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ జూనియర్ న్యాయవాదులు మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.




# గూటుపల్లె గ్రామానికి విలేజ్ సర్వేయర్ ను ఏర్పాటు చేయాలి

**రైతులను దృష్టిలో పెట్టుకోండి**

**- భూ సమస్యలతో ఇబ్బందులు పడుతున్న రైతులు**

**బేతంచెర్ల ప్రతినిధి ,మే 4(రిపబ్లిక్ న్యూస్)**
ప్రముఖ పారిశ్రామిక కేంద్రమైన బేతంచెర్ల మండలంలోని గూటుపల్లె గ్రామానికి రెగ్యులర్ విలేజ్ సర్వేయర్ ను ఏర్పాటు చేయాలని స్థానిక గ్రామస్తులు, రైతులు సోమవారం విలేకరులకు తెలిపారు. వారు మాట్లాడుతూ.దాదాపు రెండు సంవత్సరాల క్రితం విలేజ్ సర్వేయర్ గా విధులు నిర్వహించిన కేశవ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా, అతని స్థానంలో ఇన్చార్జి విలేజ్ సర్వేర్లు వస్తున్నారని, దీంతో పూర్తిస్థాయిలో భూ సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానిక గ్రామ రైతులు వాపోతున్నారు. ముఖ్యంగా గ్రామానికి చెందిన రైతులు తమ పొలాలలోని విస్తీర్ణం, సర్వే నెంబరు భూ తగాదాలను తీర్చమని మండల తాసిల్దార్ కు విన్నవించుకున్న మా సమస్యలు పూర్తిగా పరిష్కారం కావడం లేదని, వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మేము మా భూ సమస్యల పైన మండల సర్వేలను కలిస్తే , ఆ గ్రామానికి రెగ్యులర్ విలేజ్ సర్వే లేదని దీంతో మీ భూ సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం చేయలేకపోతున్నాం అని మండల సర్వేయర్ సమాధానం ఇస్తున్నారని గ్రామస్తులు,రైతులు అంటున్నారు. ఏది ఏమైనా ఉన్నతాధికారులు స్పందించి మా గ్రామానికి రెగ్యులర్ విలేజ్ సర్వేయర్ ని ఏర్పాటు చేయాలని రైతులు, ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు




# దేవనకొండలో దివ్యాంగుడి విజ్ఞప్తి

## : ఎలక్ట్రానిక్ వాహనం అందించాలని అభ్యర్థన

**దేవనకొండ, మే4( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ గ్రామానికి చెందిన మాల మారుతి అనే దివ్యాంగుడు సహాయం కోరుతూ అధికారులను ఆశ్రయించాడు.పుట్టినప్పటి నుండి అంగవైకల్యంతో బాధపడుతున్న మారుతి ప్రస్తుతం నడవలేని పరిస్థితిలో ఉన్నాడు.దినచర్యలను నిర్వహించుకోవడంలో తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నట్లు వెల్లడించాడు.ప్రస్తుతం అతను ఉపయోగిస్తున్న బండి కూడా పూర్తిగా అనుకూలంగా లేకపోవడంతో కష్టాలు మరింత పెరిగినట్లుతెలిపాడు.ఒక వ్యక్తి సహాయం లేకుండా తన పనులు చేసుకోలేని స్థితిలో ఉన్నాడని పేర్కొన్నాడు.దీనివల్ల అతని రోజువారీ జీవితం చాలా క్లిష్టంగా మారింది.తన పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని ఎలక్ట్రానిక్ వాహనం అందించాలని కోరుతున్నాడు.దివ్యాంగులకు ప్రభుత్వం అందించే సౌకర్యాలు తనకు కూడా అందించాలని అభ్యర్థించాడు.ఎలక్ట్రానిక్ వాహనం ఉంటే స్వయంగా తన పనులు చేసుకోవచ్చని ఆశాభావం వ్యక్తం చేశాడు.ఇది తనకు ఎంతో ఉపశమనం కలిగిస్తుందని తెలిపాడు.ప్రభుత్వ సహాయం లభిస్తే తన జీవితం కొంత సులభమవుతుందని పేర్కొన్నాడు.గ్రామస్థులు కూడా మారుతి పరిస్థితిపై సానుభూతి వ్యక్తంచేస్తున్నారు. అతనికిసహాయం చేయాల్సిన అవసరం ఉందని స్థానికులు అంటున్నారు.
ఈ విషయాన్ని సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరుతున్నారు.
దివ్యాంగుల సంక్షేమ పథకాల ద్వారా సహాయం అందించాలని సూచిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.గ్రామ స్థాయిలో కూడా సహాయ చర్యలు చేపట్టాలని అభిప్రాయపడుతున్నారు.
సమాజంలోని ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి సహాయం చేయాలని పిలుపునిస్తున్నారు.
ఇలాంటి వారికి చేయూత అందించడం మన బాధ్యత అని పేర్కొంటున్నారు.మాల మారుతి పరిస్థితి పట్ల అందరూ స్పందించాలని విజ్ఞప్తి చేస్తున్నారు..సామాజిక బాధ్యతగా సహాయం చేయాలని పిలుపునిస్తున్నారు.దివ్యాంగుల పట్ల మానవత్వంతో స్పందించాలని సూచిస్తున్నారు.ప్రభుత్వం కూడా త్వరగా స్పందించి సహాయం అందించాలనికోరుతున్నారు.ఎలక్ట్రానిక్ వాహనం అందిస్తే మారుతి జీవితం మారుతుందని ఆశిస్తున్నారు.ఇది అతనికి స్వయం సమర్థతను అందిస్తుందని భావిస్తున్నారు.అతని సమస్య పరిష్కారం కోసం అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని కోరుతున్నారు.సంబంధిత అధికారులు ఈ విషయాన్ని అత్యవసరంగాపరిగణించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.మాల మారుతికి సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# రాజముద్ర పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**:- రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ**



**దేవనకొండ, మే 4 (ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలం కప్పట్రాళ్ల గ్రామంలో రైతులకు 1250 రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ చైర్మన్ కప్పట్రాళ్ల బొజ్జమ్మ గారి చేతుల మీదుగా ఈ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గత ప్రభుత్వం రైతుల పాస్ పుస్తకాలపై తమ ఫోటోలు ముద్రించడం ద్వారా స్వార్థ రాజకీయాలకు పాల్పడిందని తీవ్రంగా విమర్శించారు. రైతుల ఆస్తులు, హక్కులపై వ్యక్తిగత ప్రచారం చేయడం అనేది రైతుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగాపేర్కొన్నారు.ప్రస్తుతం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రైతులకు న్యాయం చేసే దిశగా పలు సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగా రాజముద్రతో కూడిన పాస్ పుస్తకాలను అందించడం ద్వారా రైతుల హక్కులు, గౌరవంపునరుద్ధరించబడుతున్నాయని వివరించారు.రైతుల పేరుతో రాజకీయ లాభాలు పొందేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని స్పష్టం చేశారు.అదేవిధంగా దేవనకొండ మండలంలో సాగునీటి పారుదల, త్రాగునీటి సదుపాయాలు, రైతు అభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని హామీ ఇచ్చారు. ప్రతి రైతు ఆత్మగౌరవంతో, సంతోషంగా జీవించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి అద్భుత ఫలితాలు

**విద్యార్థుల ప్రతిభకు కలెక్టర్ (ఇంచార్జి) నూరుల్ ఖమర్ ప్రశంసలు**

**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)**
ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ (ఇంచార్జి) నూరుల్ ఖమర్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా ప్రతిభావంతులైన విద్యార్థులను ఆయన అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ఏపీ రెసిడెన్షియల్ స్కూల్, కాల్వబుగ్గకు చెందిన ఎం. హర్షవర్ధన్ 593 మార్కులు, పి. చంద్రబాబు 588 మార్కులు సాధించి తమ ప్రతిభను నిరూపించుకున్నారని తెలిపారు. పరిమిత వనరుల మధ్య ఇంతటి ఫలితాలు సాధించడం నిజంగా అభినందనీయం అని కొనియాడారు.విద్యార్థులు కష్టపడి చదివి లక్ష్యాలను చేరుకోవడం ద్వారా ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ విజయాల్లో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత ముఖ్యమని, వారి అంకితభావం, మార్గదర్శకత వల్లే ఇలాంటి ఫలితాలు సాధ్యమవుతున్నాయని అన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా పిల్లల విజయానికి బలమైన ఆధారమని వివరించారు.
ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఫలితాలను ఇస్తున్నాయని, భవిష్యత్తులో మరింత మంది విద్యార్థులు ఉన్నత స్థాయి విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా ప్రతిభావంతులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కలెక్టర్ కోరుకున్నారు.
ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి జి. సుధాకర్, ప్రిన్సిపాల్ ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No.:2023/87888



# వైభవంగా రూపానంద రెడ్డి పుట్టిన మరియు పెళ్లి వేడుకలు.

**ఓబులవారిపల్లి, మే 4 రి పబ్లిక్ న్యూస్.**

రైల్వే కోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మరియు ఉమ్మడి జిల్లాల పట్టణాభివృద్ధి శాఖ చైర్మన్ ముక్కా రూపానంద్ రెడ్డి పుట్టినరోజు మరియు పెళ్లిరోజు వేడుకను సోమవారం ఘనంగా నిర్వహించుకోవడం జరిగినది, ముందుగా రూపానంద రెడ్డి ఆయన సతీమణి ముక్కా వరలక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు అభిమానులు కూటమి నాయకులు, కార్యకర్తలు కోలాహలంగా ముక్కవారి పల్లి కడప చెన్నై రహదారిలోని శ్రీ ఆంజనేయస్వామి విగ్రహం వద్దకు చేరుకొని ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన ఆశీస్సులు అందుకున్న అనంతరం రైల్వే కోడూరు మండలం రాఘవ రాజపురం కడప చెన్నై రహదారి ఆనుకొని ఉన్న తెలుగుదేశం పార్టీ కార్యాలయం కు అందరూ చేరుకోవడం జరిగినది, అక్కడనుండి వేద పండితుల వేదమంత్రాల మధ్య అభిమానులు కార్యకర్తలు కూటమి నాయకులు బంధుమిత్రుల తో కోడూరు పట్టణంలోని చిట్వేలి రోడ్డు నగల రాజా ఫంక్షన్ హాల్ లో





జరిగిన వేడుకకు అందరూ హాజరు కావడం జరిగినది, అనంతరం రాజా ఫంక్షన్ హాల్ లో 200 కిలోల కేక్ ను రూపనంద రెడ్డి దంపతులు కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు, అభిమానులు కార్యకర్తలు బంధుమిత్రులు కూటమి నాయకులు అందరూ స్వీట్లు పంచుకొని అదంపుతులకు పుట్టినరోజు మరియు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం విందు కార్యక్రమంలో పాల్గొని ఆనందంగా విందు ఆరగించారు అనంతరం చిట్వేలి మండల తెలుగుదేశం పార్టీ మరియు పుల్లంపేట, పెనగలూరు మండల కేంద్రాల్లో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రూపానంద్ రెడ్డి వరలక్ష్మి దంపతుల పెళ్లిరోజు మరియు ఆయన పుట్టినరోజు వేడుకను కార్యకర్తలు నాయకులు నిర్వహించిన కార్యక్రమానికి ఆ దంపతులను ఆహ్వానించి శాలువల కప్పి పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశి వారి చేత కేక్ కటింగ్ చేయించి ఘనంగా వేడుకను నిర్వహించడం జరిగినది, ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు,అనధికారులు ఆ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు, జనసేన,తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు జడ్పిటిసి ఎంపిటిసి మాజీ సర్పంచులు నాయకులు కార్యకర్తలు వేడుకలో పాల్గొని వారికి శుభాకాంక్షలు ఆశీస్సులు తెలియజేశారు.

# అక్రమ ఉద్యోగాలపై విచారణ జరిపించాలి

**దొంగ సర్టిఫికెట్ల వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**సర్టిఫికెట్లు చూసుకోకుండా ఉద్యోగం ఇస్తారా**

**కార్తికేయ ఏజెన్సీని బ్లాక్ లిస్టులో పెట్టాలి**

**ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్బి, బీసీవై పార్టీ విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్**



**అనంతపురం క్రైమ్, మే 04,(రిపబ్లిక్ న్యూస్):**

అనంతపురం జేఎన్టీయూ ఓటిపిఆర్ఐ లో అక్రమ ఉద్యోగాలపై విచారణ జరిపించాలని ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్బి బీసీవై పార్టీ విద్యార్థి విభాగం నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రోడ్లు భవనాల శాఖ భవనం కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్ ఏఐఎస్బి బీసీవై పార్టీ విద్యార్థి విభాగం నాయకుల ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు.

**పీజీ.. అభ్యర్థికి లైబ్రరీ అసిస్టెంట్ పోస్ట్ ఎలా ఇచ్చారు**

ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి ఏఐఎస్బి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పృథ్వి, బీసీవై పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కన్వీనర్ సురేష్ యాదవ్ మాట్లాడుతూ అనంతపురం జేఎన్టీయూ ఓటిపిఆర్ఐ లో ఔట్సోర్సింగ్ ఉద్యోగం లైబ్రరీని అక్రమ పద్ధతులలో దొంగ సర్టిఫికెట్లు నియమించి విద్యార్థిని ఇంకా ఎస్కే యూనివర్సిటీలో ఎంఎల్ఐసీ డిపార్ట్మెంట్ లో విద్యను అభ్యసిస్తున్నప్పటికీ కోర్సు పూర్తి చేసుకున్నట్టు దొంగ సర్టిఫికెట్ లను పుట్టించి వాటి ద్వారా ఏజెన్సీ రూపంలో ఔట్సోర్సింగ్ జాబును కట్టబెట్టడం జరిగిందని పేర్కొన్నారు. ఉద్యోగం ఇచ్చేటప్పుడు విద్యార్థి పెడుతున్నటువంటి సర్టిఫికెట్లు ఒరిజినలా లేదంటే ఫోర్జరీ సంతకాలు గల దొంగ సర్టిఫికెట్లు అనేది విచారణ జరపకుండా డైరెక్ట్ గా ఉద్యోగంలో చేర్చుకోవడం సరైనది కాదని సూచించారు. అందులో భాగంగా కనీసం ఉద్యోగం పొందేటప్పుడు రిజిస్టర్ సర్టిఫికెట్లు ఒరిజినలా లేదా అని చూసుకోవాల్సిన బాధ్యత అధికారులపై లేదా అని ప్రశ్నించారు. కోర్సు పూర్తయినట్టు సర్టిఫికెట్లు ఫోర్జరీ చేసినటువంటి వారి పైన విచారణ జరిపించి చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.. పీజీ చదువుతున్న అభ్యర్థికి లైబ్రరీ అసిస్టెంట్ పోస్ట్ ఎలా ఇచ్చారని ప్రశ్నించారు.

**ఫోర్జరీ సంతకాలతో సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలు**

ఓటిపిఆర్ఐ లో లైబ్రరీ అసిస్టెంట్ ఉద్యోగం అవసరమని సంచాలకులు బీసీకి అభ్యర్థించారు.. అయితే సంచాలకుల అభ్యర్థన మేరకు జేఎన్టీయూ ఉన్నత అధికారులు నియామకానికి అనుమతి ఇచ్చారు. అక్కడ పోస్ట్ కాళీ ఉంది దాన్ని ఫుల్ చేయడం సరైనదే కానీ అక్రమ సర్టిఫికెట్లు పెట్టి దొంగ దారిన ఉద్యోగం పొందడం సరైనది కాదని. కరువు జిల్లాలో ఉద్యోగాల కోసం లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టి విద్యను అభ్యసిస్తూ పక్క జిల్లాలకు వెళ్లి చదువుకొని నోటిఫికేషన్లు పడితే మేము ఉద్యోగం పొందాలని ఆశతో ఒకవైపు విద్యార్థి నిరుద్యోగులు ఎదురుచూస్తూ ఉంటే కొంతమంది వ్యక్తులు ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు కానీ, చిన్న చిన్న ఉద్యోగాలు కానీ ఫోర్జరీ సంతకాలు పెట్టిచ్చి పాస్ అయినట్టు సర్టిఫికెట్లు సృష్టించి ఉద్యోగాలకు పొందుతావున్నారు. ఫోర్జరీ సంతకాలు చేసినటువంటి వారి పైన క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు తక్షణమే ఈ సంఘటన పైన విచారణ జరిపించాలని జేఎన్టీయూ విసి గారిని కోరారు. సర్టిఫికెట్లు ఒరిజినల్, దొంగ సర్టిఫికెట్లు అని చూడకుండా ఉద్యోగాన్ని ఇచ్చిన కార్తికేయ ఏజెన్సీ ని బ్లాక్ లిస్టులో పెట్టాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఆంజనేయులు జిల్లా సహాయ కార్యదర్శి చందు నగర అధ్యక్షులు మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 109 ఫిర్యాదులు

**విచారణ జరిపి ఫిర్యాదుదారులకు చట్ట పరిదిలో న్యాయం చేస్తాం**

**ఫిర్యాదులపై అలసత్వం వహించవద్దు.... అధికారులకు ఆదేశాలు**

**జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్**



**నంద్యాల క్రైం, మే 4, (రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఫిర్యాదిదారుల నుంచి 109 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో జిల్లా ఎస్పీ స్వయంగా మాట్లాడి ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని, నిర్ణీత గడువు లోపల ఫిర్యాదులను పరిష్కరించాలని, ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడాలని,ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.

గమనిక: ఉద్యోగాలు ఇప్పిస్తామని దళారులు (మధ్యవర్తులు) చెప్పే మాయ మాటలకు ప్రలోభపడి డబ్బులు ఇచ్చి ప్రజలు ఎవ్వరూ మోసపోవద్దు. అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

ఫిర్యాదులలో కొన్ని

1.నంద్యాల టౌన్ ఇస్లాంపేటకు చెందిన గిరి అనే వ్యక్తి మమ్మల్ని నమ్మించి నాకు, నా కుమార్తెకు ప్రభుత్వ ఉద్యోగం ఇస్తానని మా వద్ద నుండి పది లక్షల రూపాయలు, బంగారము తీసుకుని ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా మమ్మల్ని బెదిరిస్తున్నాడని మాకు న్యాయం చేయండని గట్టాలనగర్ కు చెందిన జ్ఞానేశ్వరి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

2.మేము ములాన్ పేట నందు నివాసం ఉంటున్నాము. మేము మా బంధువుల పెళ్లికి వెళ్లి వచ్చేసరికి మా ఇంట్లో ఉన్న నల్లపూసల దండ కనిపించడం లేదు. దీనికి కారణం మా ఇంటి కింద ఉన్న వారి మీదనే అనుమానం ఉంది. వారిని విచారించి మాకు న్యాయం చేయగలరని నంద్యాల పట్టణానికి చెందిన ఇర్ఫాన జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

3.నా భర్త ఆస్తి కోసం నన్ను శారీరకంగా ,మానసికంగా హింసిస్తున్నాడని, దీనికి మా అత్త మామలు కూడా మద్దతు ఇస్తున్నారని, నాకు న్యాయం చేయండని నంద్యాల పట్టణానికి చెందిన లక్ష్మీదేవి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. 4..శ్రీశైలక్షేత్రం వాల్మీకి అన్నదాన సత్రంలో జరుగుతున్న అవినీతి, ద్రవ్య దుర్వినియోగం గురించి, అభివృద్ధి నిరోధకము గురించి విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గిడ్డయ్య గారు జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

# కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ కు పర్యాదుల పరిష్కార వేదిక లో వినతి పత్రం ఇచ్చిన పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి





**కర్నూలు ప్రతినిధి, మే 4 (రిపబ్లిక్ న్యూస్)**

కర్నూలు జిల్లా కలెక్టర్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి జాయింట్ కలెక్టర్ నిమర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారుకల్లూరు మండలం పెద్దటేకూరు పంచాయితీ దొడ్డిపాడు గ్రామానికి చెందిన రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు. దొడ్డిపాడు గ్రామ రైతులు భూ సంబంధిత, సాగునీటి, పంట నష్టపరిహారం వంటి పలు సమస్యలతో తీవ్ర ఇబ్బంది పడుతున్నారని తెలిపారు.. ఈ సమస్యల పరిష్కారం కోసం రైతులు పలుమార్లు అధికారులు చుట్టూ తిరిగిన ఫలితం లేకపోవడం బాధాకరమని, రైతుల పట్ల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని కాటసాని రామభూపాల్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఉచిత ఇసుక అందించాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న విధానానికి విరుద్ధంగా పాణ్యం నియోజకవర్గ పరిధిలో కొందరు వ్యక్తులు ఇసుక రవాణాను అడ్డుకుని, డంపుల్లో నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత ఇసుక విధానం ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా చూడాల్సిన బాధ్యత జిల్లా యంత్రాంగంపై ఉందని, ఇలాంటి అక్రమాలు సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని కాటసాని స్పష్టం చేశారు. ఈ అంశంపై తక్షణ చర్యలు తీసుకుని కర్నూలు జిల్లాల్లో ఎటువంటి అడ్డంకులు లేకుండా ప్రజలకు ఉచిత ఇసుక అందేలా చర్యలు చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పెద్దటేకూరు గ్రామ నాయకులు హనుమంత రెడ్డి దొడ్డిపాడు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అర్జీలను స్వీకరిస్తున్న డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు.



**ఓబులవారిపల్లి మే 4 రిపబ్లిక్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార సదస్సు సోమవారం మండల తాసిల్దారు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిప్యూటీ తాసిల్దార్ సిద్దేశ్వర రావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది, ఈ సందర్భంగా సిద్దేశ్వర రావు మాట్లాడుతూ ప్రజా సమస్యలకు సంబంధించిన అర్జీలు ఐదు రావడం జరిగిందన్నారు, ముఖ్యంగా నివాస స్థల కొలతలు, భూమి కొలతలు మరియు ఆన్లైన్ తదితర సమస్యల కు సంబంధించిన వినతి పత్రాలు వచ్చాయని ఆయన తెలియజేశారు, వాటిని సంబంధిత అధికారులకు తెలియజేసి క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా ఆ సమస్యలను పరిష్కరించడం జరుగుతుందన్నారు,ప్రజలకు సంబంధించిన రెవెన్యూ సమస్యలు మరియు ప్రజా సమస్యలు ఏవైనా ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి వస్తే వెంటనే పరిష్కారం మార్గాలు చూపుతామన్నారు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారం చూపడం జరుగుతుందని ఆయన తెలిపారు మండలంలోని అధికారులు అందరూ విధిగా ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికకు హాజరై ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిమగ్నం కావాలని సిద్దేశ్వర రావు అధికారులకు తెలియజేశారు, కాదని ఎవరైనా ఈ సదస్సుకు గైర్హాజరైతే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన వారిని హెచ్చరించారు,ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మల్లికార్జునరెడ్డి, మండల సర్వేయర్ నాగలక్ష్మి వీఆర్వోలు శంకరయ్య, రాజు మనోహర్, లక్ష్మయ్య, రాంబాబు, కొర్లకుంట విఆర్ఓ నిరంజన్, ఓబులవారిపల్లి వీఆర్వో షేక్ భాను, వీఆర్వో అంబారపు శ్రీనివాసులు, వీఆర్ఏ బొమ్మి రాంప్రసాద్ ఐసిడిఎస్ అధికారి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్, విద్యుత్ శాఖ ఇంజనీరు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# డెమో ట్రైన్ ఢీకొని వ్యక్తి మృతి







**ఓబులవారిపల్లి మే 4 రిపబ్లిక్ న్యూస్.** పుల్లంపేట మండలం అనంతంపల్లి రైల్వే క్రాస్ దగ్గరలొ నంద్యాల నుండి రేణిగుంటకు వెళుతున్న డెమో ప్యాసింజర్ ట్రైన్ నెంబర్ 77211 నెంబర్ గల రైలును ఢీకొని సోమవారం సుమారు పదిన్నర గంటల సమయం లో వ్యక్తి దుర్మరణం చెందాడు, ట్రైన్ కి బలంగా ఢీకొనడం వలన ట్రైన్ ముందుభాగపు గొంతులో నుంచి నోటిలోనికి బలంగా తగులుకోవడంతో అనంతపల్లి రైల్వే క్రాస్ వద్ద ఢీకొన్న ట్రైన్ ఓబులవారిపల్లె మండల కేంద్రంలోని రైల్వే స్టేషన్ వరకు శవాన్ని తీసుకొొచ్చి అక్కడ బండిని నిలిపి శవాన్ని ట్రైన్ నుండి విడదీయడం జరిగినది, మరణానికి గల కారణాలు తెలియాల్సి ఉంది, మహేష్ మరణ వార్త తెలుసుకున్న కేతరాజు పల్లి గ్రామస్తులు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు ఇతను పుల్లంపేట మండలం కేతురాజు పల్లె గ్రామ స్తుడు పేరు పులియాల మహేష్ వయసు సుమారు 35 సంవత్సరంలో ఇతనికి ముగ్గురు పిల్లలు భార్య ఉన్నారు, ముగ్గురు ఐదు సంవత్సరంలోపు వారు కొడుకు ఇద్దరు కూతుర్లు, ప్రమాద సంఘటన తెలుసుకున్న వెంటనే రైల్వే పోలీసులు రంగం ప్రవేశం చేసి ఘటన స్థలానికి చేరుకొని శవాన్ని పరిశీలించి పంచనామా అనంతరం పోస్టుమార్టం నిమిత్తం రైల్వే ఆసుపత్రికి తరలించినట్లు పోలీసులు తెలియజేశారు, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీస్ అధికారులు తెలిపారు,

# ఓర్వకల్ నుండి అస్తవ్యస్తంగా తయారైన గుట్టపాడు ప్రధాన రోడ్డును తక్షణమే వేయాలి

**ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న డిమాండ్**





**ఓర్వకల్లు ప్రతినిధి, మే 4 (రిపబ్లిక్ న్యూస్)**

సోమవారం ఓర్వకల్లు నుండి గుట్టపాడు గ్రామం వెళ్లే ప్రధాన రహదారిని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి నాగన్న మండల కార్యదర్శి రామకృష్ణ గ్రామస్తులతో కలిసి ప్రధాన రోడ్డును పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ రహదారి గుట్టపాడు కొంతలపాడు ఉప్పలపాడు ఉయ్యాలవాడ వరకు మండల కేంద్రానికి రావాలంటే ఇదే ప్రధాన రహదారి అని ఈ రహదారి గుంతల మాయమై అస్తవ్యస్తంగా తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు బైకర్స్ ఆటోలు ఇతర వాహనాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ఈ గ్రామాల ప్రజలు పరిశ్రమల కొరకు మరియు ఏపీఐఐసీ పేరుతో వేలాది ఎకరాలను రైతులు త్యాగం చేశారని అలాంటి గ్రామాల ప్రజలు తిరిగే రోడ్లను ఈ విధంగా తయారైనా ఏమాత్రం పట్టించుకోని మండల జిల్లా అధికారులు అని అన్నారు ఇప్పటికైనా ఓర్వకల్ నుండి గుట్టపాడు మీదుగా వెళ్లే ప్రధాన రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అక్బర్ వరి షఫీ మౌలాలి తదితరులు పాల్గొన్నారు

# అవుకు పట్టణంలో మహిళలకు అవగాహన కార్యక్రమం





**అవుకు మే 04 రిపబ్లిక్ న్యూస్**
నంద్యాల మహిళా పోలీస్ స్టేషన్ సీఐ గౌతమీ అవుకు ఎస్ఐ జి. అశోక్ ఆధ్వర్యంలో అవుకు ఎంపీడీవో కార్యాలయం సమీపంలో మహిళల కోసం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని శక్తి టీమ్ నిర్వహించింది. ఈ సందర్భంగా మహిళలకు నారా యాప్ వినియోగంపై, పిల్లల పెంపకం, బాల్య వివాహాల నివారణ, గృహహింస చట్టం, సైబర్ నేరాలు వంటి ముఖ్య అంశాలపై వివరించారు. అదేవిధంగా నారా యాప్ ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఎలా సహాయం పొందవచ్చో తెలియజేశారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న లైంగిక నేరాలు మరియు వాటి వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. మహిళలు అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ సిబ్బంది, పొదుపు సంఘాల సభ్యులు మరియు అవుకు పట్టణానికి చెందిన మహిళలు కలిసి సుమారు 200 మంది పాల్గొన్నారు

## చనిపోయిన వైసిపికార్యకర్త కుటుంబానికి పరామర్శించిన వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామభూపాల్ రెడ్డి



**ఓర్వకల్లు ప్రతినిధి, మే 4 (రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు మండలం, ఉప్పలపాడు గ్రామంలో కర్నూలు జిల్లా ట్రేడ్ యూనియన్ సెక్రటరీ మాబాషా గారి తండ్రి షేక్ పెద్ద హుస్సేన్ సాహెబ్ అనారోగ్యంతో కన్నుమూశారు. ఈ విషాద వార్త తెలుసుకున్న వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి వెంటనే గ్రామానికి చేరుకుని, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబానికి ధైర్యం చెప్పి, ఇలాంటి కష్ట సమయంలో పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మీదివేముల ప్రభాకర్ రెడ్డి మరియు ఉప్పలపాడు గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విలేకరి లక్ష్మీనారాయణపై దాడిని ఖండించిన ప్రజా సంఘాలు




**గుత్తి మే 4 (రిపబ్లిక్ న్యూస్)**అనంతపురం లో మనం విలేకరి లక్ష్మీనారాయణపై దాడి చేసినవారిని శిక్షించాలని గుత్తిలో సోమవారం వర్కింగ్‌జర్నలిస్టు యూనియన్, ప్రజాసంఘాలు ధర్నాచేపట్టాయి. నాయకులు మస్తాన్, అంజన్ ప్రసాద్, పి డి ఎస్ యూ నియోజకవర్గ కార్యదర్శి వినోద్ మాట్లాడుతూ విలేకరిపై దాడి చేయడం హేయమైనచర్య అని మండిపడ్డారు. నిందితులను వెంటనే అరెస్టుచేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరుతూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ జర్నలిస్టులు,విద్యార్థి సంఘాలు ప్రజాసంఘాలు,పలువురు నాయకులుపాల్గొన్నారు.

## ప్రభుత్వ నిబంధనలను అతిక్రమిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలు పై చర్యలు తీసుకోవాలి

**ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగిస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల గుర్తింపు లైసెన్స్ రద్దు చేయాలి**



**గుత్తి మే 4 (రిపబ్లిక్ న్యూస్ )**గుత్తి మండలం ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో గుత్తి మండలంలో ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని. గుత్తి మండల విద్యాశాఖ అధికారి ఎంఈఓ రవి నాయక్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న పి.డి.ఎస్.యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.భరత్ గుత్తి మండలంలో ప్రభుత్వ నిబంధనలను తుంగల్లో తొక్కి అకాడమికర్ ప్రారంభం కాకున్న ముందే ప్రతి గ్రామానికి వెళ్లి గడపగడప తిరుగుతూ అడ్మిషన్లు సేకరిస్తున్న ప్రైవేటు విద్యాసంస్థలపైన తక్షణమే చర్యలు తీసుకోవాలి. అదేవిధంగా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తున్న ప్రైవేట్ విద్యా సంస్థల గుర్తింపు లైసెన్స్ రద్దు చేయాలని. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం గా మేము డిమాండ్ చేస్తున్నాము. లేనిపక్షంలోన పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుడతామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పి.డి.ఎస్.యు మండల అధ్యక్ష కార్యదర్శులు టి.నవీన్ ఎం.తన్వీర్ పి.డి.ఎస్.యు మండల నాయకులు అనిల్ కుమార్, సంతోష్, సాయి తదితర నాయకులు పాల్గొనడం జరిగింది

# జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు

**టాపర్లుగా నిలిచిన విద్యార్థులు మిగిలిన వారికి స్ఫూర్తిగా నిలవాలి -జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**





**అనంతపురం కలెక్టరేట్, మే 04,(రిపబ్లిక్ న్యూస్):**
10వ తరగతి పరీక్షల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్టల్స్ లలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకి అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం సన్మాన కార్యక్రమం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పాల్గొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను గుర్తించాల్సిన అవసరం ఉంది**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ హాస్టల్స్ లలో చదివి జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచినందుకు విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఎప్పుడూ అవకాశం రాలేదని, కానీ మీరు సాధించిన విజయం చాలా సంతోషాన్ని కలిగిస్తోందని పేర్కొన్నారు. జిల్లా స్థాయిలో టాపర్లుగా నిలిచిన విద్యార్థులు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. జిల్లాలో సుమారు 50 శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ సంస్థల్లో చదువుతుంటే, మిగిలిన వారు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారన్నారు. సాధారణంగా ప్రైవేట్ స్కూల్ టాపర్ల గురించే చర్చ జరుగుతుందని, కానీ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల ప్రతిభను కూడా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో దాదాపు ఎక్కువగా ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రైవేట్ వాటి కంటే ఇవి ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. కొన్ని స్కూళ్లలో ఇంకా వసతులు మెరుగుపరచాల్సి ఉన్నప్పటికీ, టీచర్ల కృషి, విద్యార్థుల పట్టుదల వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయన్నారు. కేవలం ఇంజనీరింగ్, డాక్టర్, ఐఏఎస్ చదువులే కాకుండా.. కవిత్వం, హ్యూమానిటీస్, టెక్నికల్ కోర్సులు వంటి మీకు నచ్చిన రంగాల్లో రాణించాలని విద్యార్థులను ప్రోత్సహించారు. చదువుతో పాటు సమాజం పట్ల, కుటుంబం పట్ల బాధ్యతగా ఉండాలని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

**ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కృషి చేయాలి**

మీ గ్రామాల్లో, మీ మండలాల్లో మిమ్మల్ని స్ఫూర్తిగా తీసుకుని ఎక్కువ మంది విద్యార్థులు పాఠశాలలకు రావాలని, ప్రభుత్వ పాఠశాలల్లో అనుభవమున్న టీచర్లు ఉన్నారని, మరింత మంది విద్యార్థులు పాఠశాలకు వచ్చేలా ఎన్రోల్మెంట్ పెంచుకోగలగాలని, దానివల్ల పాఠశాలలను మరింత అభివృద్ధి చేయవచ్చన్నారు. విద్యార్థులు ఎవరు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఇందుకు కృషి చేయాలని, పిల్లలందరూ కూడా అందరి పిల్లలకు తెలిపాలన్నారు. అనంతరం జిల్లా స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెమెంటో, సర్టిఫికెట్ అందించి శాలువా కప్పి సన్మానించారు. విద్యార్థులకు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సుయాశ్ కుమార్, డిఈఓ ప్రసాద్ బాబు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూకొఠారి, డిటిడబ్ల్యుఓ శ్రీనివాసరావు, ఆయా పాఠశాలల అధ్యాపకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**విద్యార్థినికి 5 వేల ఆర్థిక సాయం అందజేత**

అనంతరం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఎస్సి విభాగంలో జిల్లా స్థాయిలో టాపర్ గా నిలిచిన తాడిపత్రి ఏపీ మోడల్ స్కూల్ కు చెందిన విద్యార్థిని లాస్యకు కేశేపల్లికి చెందిన సోషల్ టీచర్ బి.నాగేంద్ర రూ. 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించగా, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా నగదు బహుమతిని విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ఎల్లన్న, చిన్న పెద్దన్న, రవిరాజు, ఓబులేసు నాగేష్, రామాంజనేయులు, ఓబులపతి పాల్గొన్నారు.

# దివ్యాంగుల సాధికారతకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది

**-కర్నూలులో 70 మందికి మూడు చక్రాల మోటార్ వాహనాల పంపిణీ**

**- సంక్షేమ పథకాలతో స్వావలంబన దిశగా అడుగులు**








**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ మే 4)**
దివ్యాంగుల సంక్షేమం, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని జిల్లా కలెక్టర్ (ఇంచార్జి) నూరుల్ ఖమర్ తెలిపారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలని ఆయన సూచించారు.
సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో విభిన్న ప్రతిభావంతులు మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా 70 మంది లబ్ధిదారులకు మూడు చక్రాల మోటార్ సైకిళ్లను ప్రజాప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.
కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యాంగులు కూడా సాధారణ వ్యక్తుల మాదిరిగానే స్వయం సమృద్ధిని సాధించేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రతి నియోజకవర్గానికి 10 మందికి చొప్పున వాహనాలు అందజేసినట్లు తెలిపారు. మిగిలిన లబ్ధిదారులకు కూడా త్వరలో వాహనాలు అందజేస్తామని చెప్పారు.
దివ్యాంగుల హక్కుల పరిరక్షణకు 1993, 2016 చట్టాల ప్రకారం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ర్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. "సుభయాన్‌అభయాన్" కార్యక్రమం కింద అవసరమైన సౌకర్యాలు లేకపోతే వెంటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
ఇంద్రధనస్సు పథకాలతో నూతన అవకాశాలు:
పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ, ఈ వాహనాల పంపిణీ ద్వారా దివ్యాంగులకు ఉపాధి, స్వావలంబనకు మార్గం సుగమమవుతుందని తెలిపారు. ఒక్కో వాహనం సుమారు లక్ష రూపాయల విలువ కలిగినదని చెప్పారు.
దివ్యాంగత్వం శరీరానికే పరిమితమని, సరైన ప్రోత్సాహం ఉంటే వారు అన్ని రంగాల్లో రాణించగలరని పేర్కొన్నారు. "ఇంద్రధనస్సు" కార్యక్రమం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, రాజకీయ అవకాశాలు వంటి ప్రయోజనాలు అందిస్తున్నామని వివరించారు.
రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల చైర్మన్ నారాయణస్వామి మాట్లాడుతూ, ప్రభుత్వం దివ్యాంగులకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రాష్ట్రంలో దివ్యాంగులకు ₹6,000, డయాలసిస్ పేషంట్లకు ₹10,000, మంచానికే పరిమితమైన వారికి ₹15,000 పెన్షన్లు అందిస్తున్నట్లు తెలిపారు.
దివ్యాంగ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, టచ్ ఫోన్లు అందిస్తూ వారి విద్యాభివృద్ధికి ప్రోత్సాహం కల్పిస్తున్నామని చెప్పారు.



పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది
కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, పేదల అభివృద్ధి కోసం ఉచిత బస్సు సౌకర్యం, పెన్షన్‌ల పెంపు వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు.
దివ్యాంగుల అభివృద్ధికి విశేష చర్యలు: గుడిసె కృష్ణమ్మ
టిడిపి జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మాట్లాడుతూ, దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం విశేషంగా కృషి చేస్తోందని తెలిపారు. జిల్లాలో 70 మూడు చక్రాల వాహనాలను పూర్తిగా ఉచితంగా పంపిణీ చేయడం అభినందనీయమన్నారు.
కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధులతో కలిసి లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు దివ్యాంగుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పి4 కార్యక్రమంలో భాగంగా 10,000 ఆర్థిక సహాయం అందజేసిన జె.పి. కిరణ్ కుమార్

**ఓర్వకల్లు ప్రతినిధి, మే 4(రిపబ్లిక్ న్యూస్)**
పాణ్యం నియోజకవర్గంలో పి4 కార్యక్రమం కింద మార్గదర్శిగా ఉన్న జె.పి. కిరణ్ కుమార్, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న మినేగా సుబ్బారెడ్డికి ₹10,000 ఆర్థిక సహాయం అందజేశారు. వారి వైద్య ఖర్చులు, రోజువారీ అవసరాల కోసం ఈ సహాయం చేశారు. కిరణ్ కుమార్ సేవాభావాన్ని స్థానికులు అభినందిస్తూ, ఇటువంటి కార్యక్రమాలు సమాజంలో మానవత్వాన్ని బలపరుస్తాయని పేర్కొన్నారు.



# బస్తిపాడు గ్రామ పొలిమేరలోనీ సమాధుల పల్లెలో కోట్ల విలువైన గ్రామకంఠం భూమిపై టిడిపి నాయకుల అక్రమ కబ్జాయత్నాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ మీడియా సమావేశం నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కల్లూరు మండల నాయకులు



**కల్లూరు ప్రతినిధి, మే 4 (రిపబ్లిక్ న్యూస్)**
సోమవారం రోజునమీడియా సమావేశంలో మాట్లాడుతూ.బస్తిపాడు కల్లా వెంకటరమణారెడ్డి సమాధుల పల్లె గ్రామంలో భూముల కబ్జా వ్యవహారం పై మీడియా సమావేశం నిర్వహించారు.. సర్వే నెంబర్ 382లో ఉన్న సుమారు 1.93 ఎకరాల భూమిని టిడిపి నాయకులు అక్రమంగా ఆక్రమిస్తూ సాగు చేస్తున్నారని ఆరోపించారు.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి, కలెక్టర్ కి గ్రీవెన్స్ కు వెళ్లిన చర్యలు లేకపోవడంతో, మా నాయకుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామ భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో సామాదుల పల్లె భూమిని పరిశీలించి పత్రిక సమావేశం నిర్వహించారు.
స్థానిక రైతులతో గొడవలు, బెదిరింపులు చేసిన ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. టిడిపి నాయకులు మా ప్రభుత్వం వచ్చింది కాబట్టి మేము సాగు చేస్తాం అనే ధోరణిని ఖండించారు.భూమిని లెవలింగ్ చేయడం వెనుక ఉన్న అసలు ఉద్దేశం ఏమిటో తెలుసని, ఇది డైవర్షన్ రాజకీయాలేనని విమర్శించారు.నాగరాజు తదితరులు ఈ వ్యవహారాల్లో ప్రధాన బాధ్యులని పేర్కొంటూ, వెంటనే అధికారులతో సర్వే నిర్వహించి నిజాలను ప్రజలకు ముందు ఉంచాలని సవాల్ విసిరారు.గ్రామ ప్రజల హక్కులను కాపాడేందుకు చివరి వరకు పోరాడుతామని వైఎస్సార్సీపి నాయకులు స్పష్టం చేశారు,చిన్నటేకూరు ఈశ్వరయ్య మాట్లాడుతూ.
382 సర్వే నంబర్ భూమి వివాదంపై అసలు నిజాలు బయటపెట్టాలి
మాటలు కాద,ఆధారాలతో మాట్లాడుతున్నాం...388, 382 సర్వే నంబర్ల భూములపై జరుగుతున్న అన్యాయాన్ని ఇక దాచిపెట్టలేరు...మా బావ శ్రీధర్ ,కి 388 సర్వే నంబరులో దాదాపు 20 ఎకరాలకు పైగా భూమి ఉంది.మా మామగారు కొనుగోలు చేసిన 11 ఎకరాల్లో ఇద్దరు అన్నదమ్ములకు సమానంగా ఐదున్నర ఎకరాలు రావాల్సిన చోటరికార్డుల్లో మాత్రం 5 ఎకరాలు 43 సెంట్లు మాత్రమే చూపిస్తున్నారు.అదే అనుభవంలో (గ్రౌండ్‌లో) అయితే 4 ఎకరాలు 93 సెంట్లు మాత్రమే ఉంది.ఇది ఎవరి నిర్లక్ష్యం,ఇది ఎవరిఅక్రమం,రామాంజనేయులు మీరు వైసీపీ నాయకులపై ఆరోపణలు చేస్తున్నారు. కానీ అసలు నిజం ఏంటంటే బాధితుడు మీ పార్టీ కార్యకర్తే, మన బీసీ సమాజానికి చెందిన వ్యక్తే..బీసీ నాయకుడిగా మీరు మాట్లాడే ముందు..బీసీ రైతుకు జరుగుతున్న అన్యాయం కనిపించలేదా?మా వాళ్లు ఎక్కడైనా ఒక సెంటు భూమి ఎక్కువగా ఆక్రమించి ఉంటేఅది మా హక్కు కాదని చెబుతున్నాం.అవసరమైతే చెట్లు తొలగించడానికి కూడా సిద్ధంగా ఉన్నాం..అంత నమ్మకంతో మాట్లాడుతున్నాం.రేపే ఎ=హా, సర్వేయర్‌ను పిలిపించి, రెండు పార్టీల సమక్షంలో సరిహద్దులు నిర్ణయించాలి...నేను బంధువుగా వస్తాడ మీరు పార్టీ కార్యకర్తగా రండిడ కలిసి నిజం,బయటపెట్టుదాం..సమాధులపల్లె గ్రామ కంఠం గురించి మీరు చెప్పిన మాటలు కూడా వాస్తవాలకతీతం. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఒక్కఅడుగుకూడా కబ్జాజరగలేదు.అయితే 2014 తర్వాత 22 ఎకరాల్లో సాగులో ఉన్న రైతుల భూములను మార్చి, నిజమైన రైతుల పేర్లు తీసేసి, ఇతరుల పేర్లకు మార్చిన ఘటనలు జరిగాయి.ఈ కార్యక్రమంలో కల్లూరు వైఎస్ఆర్సిపి మండలం నాయకులు మండల అధ్యక్షులు పుసులూరు రామకృష్ణారెడ్డి, బస్తిపాడు కల్లా వెంకటరమణారెడ్డి, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, చిన్నటేకూరు ఈశ్వరయ్య , నాయకల్ చంద్రా రెడ్డి , ఉలిందకొండ రమణారెడ్డి, బొల్లవరం చాంద్ , పర్ల అశోక్ రెడ్డి, మార్కాపురం గణమద్దిలేటి , పర్ల సుంకన్న , ఉలిందకొండ రమణారెడ్డి , చెట్ల మల్లాపురం భూపాల్ రెడ్డి, కొంగనపాడు కేశవరెడ్డి , లక్ష్మీపురం సత్యం రెడ్డి మరియు వైఎస్ఆర్ సీపీ కార్పొరేటర్లు దండు లక్ష్మి కాంత్ రెడ్డి గారు, నారాయణ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి భారీ విజయం.

## మల్లాపూర్ మండల కేంద్రంలో సంబరాలు



**మల్లాపూర్ : మే 4 (రిపబ్లిక్ న్యూస్)**
పశ్చిమ బెంగాల్, అస్సాం, పుదుచ్చేరి రాష్ట్రాలలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడంపై మల్లాపూర్ బీజేపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి.
మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక భరతమాత కూడలి వద్ద సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ గారి నాయకత్వానికి, అభివృద్ధి, సంక్షేమ పాలనకు ప్రజలు పట్టం కట్టారని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి కి పెరుగుతున్న ఆదరణకు ఈ ఫలితాలే నిదర్శనమని అన్నారు. తెలంగాణలో కూడా రానున్న రోజుల్లో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి , మండల ఉపాధ్యక్షులు లవంగ శివ, మండల నాయకులు గడ్డం నర్సిరెడ్డి, పట్టణ అధ్యక్షులు ముస్కెరి రాజ్ కుమార్, బూత్ అధ్యక్షులు గాండ్ల గంగరాజు, ఎర్ర రాజు, భూక్యా రాజశేఖర్, మొరపు గంగరాజాం, కోలా రాజేందర్, కోప్పేలా లక్ష్మారెడ్డి, అడగట్ల ప్రసాద్, ముస్కెరి సంతోష్, సంతరాజం,, గంగాధర్,,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక రైతు వారము కార్యక్రమం



**మల్లాపూర్ మే 4 (రిపబ్లిక్ న్యూస్)**
ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక లో భాగంగా ఈరోజు చిట్టాపూర్ రైతు వేదికలో రైతు వారము రైతు వేదిక స్థాయి సమావేశం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు మట్టి ఆరోగ్య యాజమాన్యం–మట్టి పరీక్షలు, సమగ్ర పోషక యాజమాన్యం, ప్రకృతి వ్యవసాయం, నానో యూరియా, డి ఏ పి వినియోగం, సన్న వరి రకాల సాగుపై అవగాహన, యూరియా బుకింగ్ యాప్, వరి కోతల అనంతరం కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంపతి శంకరమ్మ, ఉపసర్పంచ్ ప్రణయ్ గౌడ్, ఆత్మ కమిటీ మెంబర్ లింగారెడ్డి, ఏ ఈ ఓ వంశీ, పంచాయతీ సెక్రటరీ అశోక్, వార్డు మెంబర్లు, అభ్యుదయ రైతులు శంకర్, రాజేందర్, రాజారెడ్డి, చింతామణి తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్‌లో కే (రే) టుగాళ్లు

## ముటేషన్ కు ముప్పు తిప్పలు -రెవిన్యూలో అవినీతి తిమింగలాలదే రాజ్యం

## అర్జీదారులు జిల్లా కలెక్టర్ కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు -స్పందన పై స్పందించని జిల్లా కలెక్టర్



**అనంతపురం కలెక్టరేట్, మే 04,(రిపబ్లిక్ న్యూస్):**
అనంతపురం జిల్లా వ్యాప్తంగా భూ సమస్యల అర్జీదారులు వందల సంఖ్యలో ప్రజా సమస్యల పరిష్కార వేదికకు తరలి వస్తున్నారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే స్పందన అర్జీదారులకు కరువైందని చెప్పవచ్చు. ఏళ్ల తరబడి భూ సమస్యలు పరిష్కారం కాక అర్జీదారులు రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షణలు చేస్తూనే ఉన్నారు.
పరిష్కరించాల్సిన రెవెన్యూ అధికారులు భూ అక్రమ దారుణాలతో కుమ్మక్కై లక్షల రూపాయలను దండుకుంటున్నారు. దీంతో నిజమైన భూహక్కుదారులు బలైపోతున్నారు. ఇంత తతంగం రెవెన్యూ మండల తహసిల్దార్ కార్యాలయాలలో జరుగుతున్నప్పటికీ ఉన్నత అధికారులు స్పందించరు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో "జిల్లా కలెక్టర్,
జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా రెవెన్యూ అధికారి తదితర అధికారులు మాత్రమే పనిచేస్తున్నారు. అయితే ప్రజా సమస్యల పరిష్కార వేదిక రెవెన్యూ భవనంలోజిల్లా ఉన్నత అధికారులు మాత్రం కుర్చీలకే పరిమితమయ్యారు. వీరికి నాలుగు ఆదివారాలు సెలవు అయితే... నాలుగు సోమవారాలు సమగ్రంగా విధులు సక్రమంగా నిర్వహించరు ... అందులోనూ రెండో శనివారం
ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు. నెల మొత్తంలో తొమ్మిది రోజులు ప్రభుత్వ అధికారులకు సెలవులు ఉన్నప్పటికీ... నెల మొత్తం కలిపి 30 రోజులు అయితే కేవలం జిల్లా ఉన్నత అధికారులు విధులు నిర్వహించేది మాత్రం 19 రోజులు మాత్రమే... అయితే ఉన్నత అధికారులకు నెల మొత్తం జీతాలు ఎందుకనే విమర్శలు జిల్లా వ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. వీటిని దృష్టిలో పెట్టుకొని పని చేయాల్సిన అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా భూ హక్కుదారుల అర్జీలను సమగ్రంగా పరిష్కరించకుండా.. నిర్లక్ష్యం చేస్తూ పబ్బం గడిపేస్తున్నారు.
సకాలంలో అర్జీలను పరిష్కరించని అధికారులపై జిల్లా కలెక్టర్ దృష్టి పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.
నీతి నిజాయితీ గల అధికారులు కొంతమంది రెవెన్యూలో ఉన్నప్పటికీ కూడా... కొంతమంది అవినీతి అధికారుల వల్ల రెవెన్యూ సెక్టార్ కే చెడ్డపేరు తీసుకువస్తున్నారు. అలాంటి వారిపై జిల్లా కలెక్టర్ దృష్టి సారించి శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది.

### భూహక్కుదారుల భూములను అన్యాయంగా అక్రమార్కులకు కట్టబెట్టి

తర తరాల ఆస్తి .. వంశపారంపర్యంగా సాగు చేసుకుంటూ వస్తున్న భూములను కొందరు అక్రమార్కులు కలిసి వీఆర్వో, ఆర్ ఐ, ఉప తహసిల్దార్, మండల తహసిల్దార్ లకు లక్షల రూపాయల ముడుపులను కట్టబెట్టి.. కోట్ల రూపాయల విలువ చేసే భూములను కొల్లగొడుతున్నారు.



**అక్రమార్కులతో లక్షల రూపాయలు దండుకున్న అవినీతి తిమింగలం డిప్యూటీ తహసిల్దార్**

దీంతో అక్రమార్కులు కోట్ల రూపాయలకు పడగలెత్తుతున్నారు. భూహక్కుదారుల భూములను అన్యాయంగా అక్రమార్కులకు కట్టబెట్టి .. అక్రమ సంపాదనే ధ్యేయంగా కొందరు రెవిన్యూ అధికారులు పనిగట్టుకొని పనిచేస్తున్నారు. బాధ్యత మరిచి వ్యవహరిస్తున్న రెవిన్యూ అధికారులు జిల్లా వ్యాప్తంగా కోకొల్లలు. వ్యక్తిగత ఆదాయానికి ముగ్గు చూపుతున్న అధికారులు మొత్తం అక్రమార్కులకే వంతు పాడుతున్నారు.
దీంతో నిజమైన భూహక్కుదారులు నష్టపోతున్నారు.
ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలమూలల నుండి వెయ్య ప్రయాసల గూర్చి అర్జీదారులు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వస్తే ... అన్నయ్య చేయాల్సిన రెవిన్యూ అధికారులు మొత్తం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.
అర్జీదారుల పట్ల అసహనం వ్యక్తపరుస్తున్నారు. ఏకంగా కొందరు అధికారులు ఏడు సంవత్సరాలకు పైగా ... పది సంవత్సరాలకు పైగా సివిల్ కోర్టు ఆర్డర్ ఇచ్చినప్పటికీ కూడా వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారు. ఆర్డీవో కోర్టులో
ఆర్డరు అయిన అర్జీదారులను కూడా రెవెన్యూ అధికారులు పనిచేయకుండా అర్జీదారులకు ముప్ప తిప్పలు పెడుతున్నారు. రెవెన్యూ క్లినిక్ లో బాధితులు కోకొల్లలు.

### రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై భూములు కాజేశారు.

అనంతపురం జిల్లా గుంతకల్లు మండలం నాగసముద్రం రెవిన్యూ గ్రామ పొలం సర్వేనెంబర్ 55- 9.86 ఎకరాలు, సర్వే నెంబర్ 56- 1258 ఎకరాలు, సర్వేనెంబర్ 111- 8.17 ఎకరాలు, సర్వేనెంబర్ 112- 10.97 ఎకరాల భూమి ఇలా నాలుగు సర్వే సంజర్ల మీద దాదాపుగా 41.58 ఎకరాల




రీ సర్వే, అడంగల్ మార్పులు, ఎల్పీ నంబర్ సవరణ, పాస్పుస్తకాల సవరణలు, పాస్పుస్తకాల పంపిణీ ఇలా అర్జీదారులను రెవెన్యూ కార్యాలయాల చుట్టూ అధికారులు తిప్పుతున్నారు. అనంతపురం జిల్లాలో మండల తహసిల్దార్ కార్యాలయాలలో కొంతమంది రెగ్యులర్ తహసిల్దార్లు లేకపోవడంతో ఉన్న తహసిల్దార్లను ఇంచార్జ్ తహసిల్దార్లుగా నియమించడంతో పని భారం పెరగడంతో అధికారులు ఒత్తిడికి లోనవుతున్నారు. (ప్రభుత్వం రెగ్యులర్ తహసిల్దార్లను భర్తీ చేయాల్సిన అవసరం ఉంది.)

భూమి నలుగురు కొడుకుల పేర్లపై ఉంది. 1. గంప మల్లన్న (లేట్), 2, నాగ మునయ్యు, 3, రామాంజనేయులు, 4 గోపాల్ అనే వ్యక్తులకు వారసత్వంగా వచ్చింది. 1966 డాక్యుమెంటేషన్ ప్రకారం నలుగురు కొడుకులకు ఒక్కొక్కరికి కొంత భూమి చొప్పున 1972లో ముగ్గురు వ్యక్తుల పేర్ల మీద రిజిస్ట్రేషన్ అయింది. ఎన్నో ఏళ్లుగా భూమిలో అనుభవంలో ఉండి సాగు చేసుకుని జీవనోపాధి పొందుతున్నారు. గత కొన్ని ఏళ్ల క్రితం తల్లిదండ్రుల ఆస్తిగా వచ్చిన ఈ భూమిపై కొందరు ఆక్రమార్కులకు కన్నుబడింది. దీంతో ఎలాగైనా కాజేయాలని కుట్రపన్నారు. అనుకున్నదే అదునుగా రెవిన్యూ అధికారులతో కుమ్మక్కై వారికి అడిగినంత ముడుపులు కట్టబెట్టి భూములు కాజేశారు.

### నిజమైన భూహక్కుదారులకు కలెక్టర్ న్యాయం చేసేనా

తాతల తరాల నుంచి సాగులో ఉన్న భూములను వీఆర్వో, ఉపతహసిల్దార్, మండల తహసిల్దార్ లు కలిసి అక్రమార్కులతో చేతులు కలిపి లక్షల రూపాయలను ముడుపులుగా తీసుకున్నారు. దీంతో నిజమైన భూహక్కుదారులకు ముటేషన్ చేయాల్సి ఉన్నా కూడా ముటేషన్ చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారు.
అక్రమార్కులకు రెవిన్యూ అధికారులు వన్ బి, అడంగల్, వెబ్ ల్యాండ్ లో నమోదు చేసి లక్షల రూపాయలను దండుకున్నారు. కాసులకు కక్కుర్తి పడిన రెవిన్యూ అధికారులు నిజమైన భూహక్కుదారునికి ముటేషన్ చేయాల్సి ఉన్నా కూడా... సంవత్సరాల తరబడి కార్యాలయాల చుట్టూ తిప్పుతూనే ఉన్నారు. మండల తహసిల్దార్ కార్యాలయాలలో పనిచేయాల్సిన రెవిన్యూ అధికారులు పనిచేయకపోవడం వల్లనే... జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు
జిల్లా నలమూలల నుండి అర్జీదారులు వరుసల కట్టారు.
మండల రెవెన్యూ అధికారులు సక్రమంగా విధులు నిర్వహిస్తే .. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అర్జీదారులు రావలసిన పనిలేదు. కాసులకు కక్కుర్తి పడిన మండల రెవెన్యూ అధికారులు మొత్తం అమాయకుల ను ఆసరాగా చేసుకుని ... అన్యాక్రాంతంగా... అప్పనంగా అక్రమార్కులకు .. భూములను కట్టబెట్టేస్తున్నారు. దీంతో రెవెన్యూ అధికారులు కోట్లకు పడగలెత్తారు. వీటిపై దృష్టి పెట్టాల్సిన ఏసీబీ అధికారులు .. అక్రమ సంపాదన రెవిన్యూ అధికారులపై ఎందుకో మరి దృష్టి సారించలేకపోతున్నారు.

## బిజెపి అధికారంలోకి వచ్చిందని కొన్యాల యువ నాయకులు సంతోషాన్ని వ్యక్తపరిచారు

**హత్నూర 04/05/26( రిపబ్లిక్ న్యూస్)**



హత్నూర మండల్ కొన్యాల గ్రామ యువ నాయకులు కురుమ సంఘం అధ్యక్షుడు జగ్గంపేట పోచయ్య మాట్లాడుతూ అస్సాం పశ్చిమబెంగాల్ ఈరోజు వచ్చిన ఐదు రాష్ట్రాల ఫలితాలలో బిజెపి పార్టీ అధిక సీట్లు అధిక స్థానాలు దూసుకొచ్చిందని కొన్యాల గ్రామ యువ నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు అలాగే టపాసులు కేక్ కటింగ్ లు మరియు గెలిచిన పార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తపరిచారు అలాగే తమిళనాడు ఎన్నికల్లోను టీవీకే విజయ్ విజయ దంక మోగించాలని వారికి కూడా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పత్తి ఎల్లెందర్ చాకలి లక్ష్మణ్, గొల్ల బీరప్ప మరియు తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు ఎన్నికల ఫలితాల్లో సంచలనం నటుడు విజయ్ టీవీకే పార్టీ అన్యూహ ప్రదర్శన!

**బుగ్గన మధుసూదన రెడ్డి సామాజిక విశ్వేషకుడు**

**బేతంచర్ల ప్రతినిధి, మే 4 (రిపబ్లిక్ న్యూస్)**



అందరూ ఊహించినట్లే సంచలనం సృష్టించిన టీవీకే పార్టీ – రాజకీయాల్లో కొత్త శకానికి నాంది,సంకేతం! ( తమిళగ వెట్రి కజగం )మరోసారి తమిళనాడు ఓటర్లు ఎవ్వరూ ఊహించని రీతిలో విలక్షణ తీర్పు ఇచ్చారు.ఈమారు తమిళ హీరో విజయ్ పార్టీ అయిన టీవీకే పార్టీకి బ్రహ్మరథం పట్టారు.మొత్తం 234 స్థానాలు ఉండగా, ఇప్పటికే టీవీకే పార్టీ 104 చోట్ల చాలా స్పష్టమైన అధిక్యంలో వుంది.దీన్నిబట్టి చూస్తే ఇప్పటికే తమిళనాడు సీఎం పీఠంపై హీరో విజయ్ ఆశీనులు కావడం దాదాపు ఖాయం అయినట్లే.ఇక మిగతా రాష్ట్రాల విషయానికి వస్తే పశ్చిమ బెంగాల్ లో టీఎంసీ పార్టీ అధిపత్యానికి గండి కొట్టి భాజపా పార్టీ అధిక్యంలో కొనసాగుతూ వుంది.ఇక అస్సాంలో సైతం భాజపా సంపూర్ణ అధిపత్యం సంపాదించగా, పుదుచ్చేరిలో ఎన్నార్ కాంగ్రెస్ (ఎన్డీయే )జోరు చూపి అధిక్యంలో ఉండగా,కేరళలో మాత్రం (యూడీఎఫ్ ) మంచి జోరు చూపి చాలా స్పష్టమైన అధిక్యం చూపి అధికారం చేపట్టే దిశగా ముందడుగు వేయడం అనేది దాదాపు ఖాయమై పోయింది.ఇది ఇలా ఉంటే ఇదివరకు తమిళనాడు రాజకీయాల్లో చక్రం తిప్పడం అనేది కమలహాసన్,విజయ్ కాంత్,రజనీకాంత్ వంటి పెద్ద పెద్ద హీరోలతోనే సాధ్యం కాలేదు.అలాంటిది ప్రస్తుత తమిళ దళపతిగా తమిళ రాష్ట్ర ప్రజల మన్ననలు అందుకుంటున్న విజయ్ కి మాత్రమే సాధ్యం కావడం ఎంతైనా హర్షణీయమైన,పెను సంచలనాత్మక విషయం.అదేమాదిరి ఫలితాలు వెలువడక ముందు నుంచి పలు ఛానెళ్ల సర్వేలు విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీకి విజయ అవకాశాలు వున్నాయి అని అంచన వేసినప్పటికి ఏ మూలానో ఇటు ప్రజలకు,అటు రాజకీయ విశ్లేషకులకు ఒకింత అనుమానంగా ఉండేది.అయితే వారి అనుమానాలన్నింటిని పటా పంచలు చేస్తూ విజయ్ సారథ్యంలోని టీవీకే పార్టీ తమిళ ఓటర్ల హృదయాలను గెలుచుకోని తమిళనాడులో ఓ అతి పెద్ద పార్టీగా అవతరించడం ఎంతైనా ఒక గొప్ప విశేషం. ఏదిఏమైనా మొదట్నుంచి కూడా తమిళ ఓటర్లు ఒకే పార్టీకి వరుసగా పట్టం కట్టరు.ఒక్కో పర్యాయం ఒక్కో పార్టీకి అవకాశం ఇస్తూ తమ పరిణతిని, వివేకాన్ని చాటుకుంటూ తమకంటూ ఒక ప్రత్యేకతను సృష్టించుకున్నారు అనే మాట అక్షర సత్యం.అలాగే తమిళ దళపతి విజయ్ ఈ అసాధారణ,అత్యద్భుత ఫలితాలతో కేవలం కింగ్ మేకర్ కాదు ' కింగే ' అని నిరూపించుకుంటూ తాను పోటీ చేసిన చెన్నై జిల్లాలోని అయిన పెరంబుర్,తిరుచ్చి జిల్లాలోని తిరుచ్చి రెండు ఈస్ట్ నియోజకవర్గాల నుంచి బరిలోకి దిగి మరీ విజయకేతనం ఎగురవేశారు జోసెఫ్ విజయ్ చంద్రశేఖర్.ఏమైనా టీవీకే పార్టీని స్థాపించిన రెండేళ్ల రెండు మాసాల అతి స్వల్ప వ్యవదిలోనే ఒక గొప్ప చరిత్ర లిఖించారు తమిళ హీరోగా అశేష తమిళ ప్రజల్లో పాపులర్ గా ముద్రపడ్డ విజయ్ గారు. అంతేకాదు టీవీకే ఏర్పాటు తర్వాత తొలిసారి జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలతో ' విజిల్ ' వేయించి మరీ మెజారిటీ స్థానాలు గెలవడం ద్వారా అటు సినిమాల్లోనే కాదు ఇటు పాలిటిక్స్ లోనూ ' సూపర్ హిట్ ' కొట్టారు విజయ్.జయ జయహో విజయ్! హ్యాట్సాఫ్ టూ తమిళ ఓటర్స్

# ప్రజా సమస్యల పరిష్కారంపై విశ్వాసం పెంపొందించాలి

**13 మండలాల్లో ఒక్క ఫిర్యాదు కూడా లేకపోవడం.. గ్రీవెన్స్ వ్యవస్థపై అసంతృప్తి - అధికారులకు షోకాజ్ నోటీసులు**

**కలెక్టర్ల కాన్ఫరెన్స్‌కు ముందు కేపిఐలు తప్పనిసరిగా అప్‌డేట్ చేయాలి -జిల్లా ర్యాంకింగ్ ను మెరుగుపరచండి**

**ప్రతి సోమవారం గ్రీవెన్స్‌లో ఆర్డీఓల ప్రత్యక్ష భాగస్వామ్యం -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల బ్యూరో, మే 04(రిపబ్లిక్ న్యూస్):** ప్రజా సంతృప్తి పెంపు, సేవల మెరుగుదల, సమయానుకూల పరిష్కారం లక్ష్యంగా అధికారులు పనిచేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పునరుద్ఘాటించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం వివిధ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆ నమ్మకాన్ని ప్రతి అధికారి ప్రజల్లో కలిగించాల్సిన బాధ్యత ఉందన్నారు. గత వారం 13 మండలాల నుంచి ఒక్క ఫిర్యాదు కూడా రాకపోవడంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. దీనిపై సంబంధిత ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ డీఆర్ఓ ను ఆదేశించారు. ఈ నెల 7, 8 తేదీలలో జరిగే కలెక్టర్ల సమావేశాన్ని దృష్టిలో ఉంచుకుని, అన్ని శాఖల అధికారులు తమకు సంబంధించిన కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్లను కేపీఐ లు తక్షణమే పూర్తి చేసి ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ఈ పారామీటర్ల ఆధారంగానే జిల్లాకు ర్యాంకింగ్ నిర్ణయించబడుతుందని తెలిపారు.




**గ్రీవెన్స్ వ్యవస్థ బలోపేతానికి కొత్త విధానం**

జిల్లా కేంద్రంలో రోజుకు 300-400 వరకు గ్రీవెన్స్ దరఖాస్తులు వస్తున్నాయని, క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కాకపోవడం వల్లే ప్రజలు కలెక్టరేట్‌ను ఆశ్రయిస్తున్నారని కలెక్టర్ పేర్కొన్నారు. ఇకపై ప్రతి సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమంలో ఆర్డీఓలు నేరుగా పాల్గొని తమ డివిజన్‌కు సంబంధించిన ఫిర్యాదులను స్వీకరించి పరిష్కరించాలని ఆదేశించారు. గ్రీవెన్స్ అనంతరం వారితో సమీక్ష నిర్వహించి పరిష్కారాలపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. తహసీల్దార్ కార్యాలయాల్లో గ్రీవెన్స్ వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, ప్రజలు స్థానిక స్థాయిలోనే న్యాయం పొందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఒక్క గ్రీవెన్స్ నమోదు కాని మండలాల అధికారులపై చార్జెస్ ఫ్రేమ్ చేయాలని, సంబంధిత అధికారులు ఈ నెల 11 వ తేదీ కలెక్టర్ కార్యాలయంలో వ్యక్తిగతంగా హాజరై వివరణ ఇవ్వాలని ఆదేశించారు. జిల్లాను రాష్ట్రంలో మొదటి 10 స్థానాల్లో నిలపాలని లక్ష్యంగా పెట్టుకోవాలని, ఏ విభాగం 14వ ర్యాంక్ కంటే దిగువన ఉంటే తీవ్రంగా పరిగణిస్తామన్నారు. ప్రస్తుతం కొన్ని విభాగాల్లో జిల్లాకు తక్కువ ర్యాంకులు రావడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు.

**ఆన్‌లైన్ సేవలు - పెండింగ్ పనులపై దృష్టి**

వివిధ శాఖలకు సంబంధించిన ఆన్‌లైన్ ఎంట్రీలు సమయానికి చేయకపోవడం వల్లే ర్యాంకులు పడిపోతున్నాయని పేర్కొన్నారు. లేబర్, ఫిషరీస్, ఇండస్ట్రీస్ వంటి శాఖల పెండింగ్ ఫైళ్లను వెంటనే పరిష్కరించాలని సూచించారు. సమావేశాలకు సమర్పించే నివేదికలు సంక్షిప్తంగా, స్పష్టంగా ఉండాలని, పథకం లక్ష్యాలు మరియు సాధించిన ఫలితాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. అన్ని శాఖల అధికారులు తమ నివేదికలను సమయానికి సమర్పించాలని ఆదేశించారు.

**బెస్ట్ ప్రాక్టీసెస్ - వినూత్నతకు ప్రాధాన్యం**

జిల్లాలో వినూత్న పద్ధతులను ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. భూగర్భ జలాల పునరుద్ధరణ, డానిష్ ఫైబర్ రోడ్ల నిర్మాణం, తక్కువ ఖర్చుతో వ్యవసాయంలో నైలాన్ స్ట్రిప్స్ వినియోగం వంటి ఉత్తమ పద్ధతులను ఇతర ప్రాంతాల్లో కూడా అమలు చేయాలని సూచించారు. ఎన్టీఆర్ హౌసింగ్‌కు సంబంధించిన నిధులు, పీజీఆర్ఎస్ ఫిర్యాదులు, ఆన్‌లైన్ డేటా ఎంట్రీలు వంటి పెండింగ్ అంశాలను తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పనితీరును మెరుగుపరచాలని సూచించారు. ఏ విభాగంలోనూ జిల్లా పేరు తక్కువ పనితీరుతో ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# ఫెయిల్ విద్యార్థులపై ప్రత్యేక దృష్టి

**సప్లిమెంటరీలో ఉత్తీర్ణతే లక్ష్యం: అధికారులకు దిశానిర్దేశం**

**విద్యార్థుల్లో స్ఫూర్తి నింపాలి - స్పెషల్ ఆఫీసర్లకు కలెక్టర్ సూచనలు**

**3,375 మంది ఫెయిల్ విద్యార్థులపై ప్రత్యేక కార్యాచరణ**

**రెమెడియల్ క్లాసులతో విద్యార్థులకు నూతన ఆశలు**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, మే 04 రిపబ్లిక్ న్యూస్** పదవ తరగతి పరీక్షల్లో విఫలమైన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించి సప్లిమెంటరీ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో స్పెషల్ ఆఫీసర్లకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. జిల్లా పదో తరగతి ఫలితాలు రాష్ట్ర స్థాయిలో మెరుగ్గా ఉన్నప్పటికీ, ప్రభుత్వ పాఠశాలలకు చెందిన 3,375 మంది విద్యార్థులు ఫెయిల్ కావడం ఆందోళనకరమని కలెక్టర్ పేర్కొన్నారు. ముఖ్యంగా సైన్స్, గణితం సబ్జెక్టుల్లో ఎక్కువ మంది విఫలమవ్వగా, తెలుగులో కూడా విద్యార్థులు ఫెయిల్ కావడం గమనార్హమని చెప్పారు. ఒకటి, రెండు లేదా మూడు సబ్జెక్టుల్లో విఫలమైన విద్యార్థుల వివరాలను సవివరంగా విశ్లేషించి, వారికి తగిన విధంగా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఫెయిల్ అయిన విద్యార్థుల కోసం ప్రతి రోజు ఉదయం 8:30 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు రెమెడియల్ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 20 మందికి పైగా విద్యార్థులు విఫలమైన పాఠశాలలలోనే ఈ తరగతులు నిర్వహించాలన్నారు. స్పెషల్ ఆఫీసర్లు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు ఈ తరగతులను క్రమం తప్పకుండా తనిఖీ చేసి, విద్యార్థుల్లో నమ్మకం కలిగించేలా ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థుల డేటా సేకరణకు సంబంధించి తల్లిదండ్రుల సరైన ఫోన్ నంబర్లను నమోదు చేసి డేటాను శుద్ధి చేయాలని ఆదేశించారు. ఫెయిల్ అయిన విద్యార్థులను సంప్రదించే ప్రయత్నాల్లో అనేక ఫోన్ నంబర్లు అందుబాటులో లేకపోవడం వంటి సమస్యలను సరిదిద్ది తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే, అధికారుల పనితీరులో బాధ్యతాయుత ధోరణి అవసరమన్నారు. తనిఖీలకు సంబంధించిన ఫోటోలను గ్రూపుల్లో కాకుండా నేరుగా తమకు పంపాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లను కనీసం 10 శాతం పెంచే దిశగా కృషి చేయాలని, నాణ్యత లేని ప్రైవేట్ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను గుర్తించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న యూనిఫాంలు, విద్యా కానుక కిట్లు, పాఠ్యపుస్తకాలు, పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనం వంటి సౌకర్యాలను ప్రజలకు వివరించి, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలని అన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది మరియు విద్యాశాఖ అధికారులు సమన్వయంతో పనిచేసి మొదటి తరగతిలో అడ్మిషన్లను పెంచేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డీఆర్వో రాము నాయక్, ఆర్డీఓ విశ్వనాథ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, డీఈఓ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను వేగంగా పరిష్కరించాలి

**బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలి**

**రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి అవసరం -పీజీఆర్ఎస్‌కు 272 దరఖాస్తులు స్వీకరణ**







**నంద్యాల బ్యూరో, మే 04 (రిపబ్లిక్ న్యూస్):** ప్రజా సమస్యలను నిర్దిష్ట గడువు ఎస్ ఎల్ ఎ లోపే వేగంగా పరిష్కరించి, బియాండ్ ఎస్ఎల్ఏకు వెళ్లకుండా చూడాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డీఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి ఉమామహేశ్వరి, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అధికారుల లాగిన్‌లలో ఉన్న అర్జీలను వెంటనే పరిశీలించి, పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రస్తుతం 123 అర్జీలు ఓపెన్ చేయకుండా ఉన్నాయని పేర్కొంటూ, వాటిని తక్షణమే పరిష్కార దిశగా తీసుకెళ్లాలని ఆదేశించారు. జిల్లాలో 280 రీఓపెన్ దరఖాస్తులు ఉన్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించి అర్జీదారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయాల పరిధిలో రీఓపెన్ అయిన కేసులను అత్యంత ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. ముఖ్యంగా రెవెన్యూ, సర్వే, పంచాయతీరాజ్ శాఖలకు సంబంధించిన కేసులు అధికంగా రీఓపెన్ అవుతున్నాయని, సంబంధిత అధికారులు సమగ్రంగా పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు.

**రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 159 అర్జీల స్వీకరణ**

భూ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ క్లినిక్స్ ద్వారా సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు మొత్తం 159 అర్జీలు స్వీకరించగా, వాటిలో...గ్రామ/వార్డు సచివాలయ సేవలు 7, అడంగల్ సవరణలు 58, చుక్కల భూముల క్రమబద్ధీకరణ & 22-ఎ భూములు 18, అసైన్డ్ భూములు, ఆక్రమణలు 19, రెవెన్యూ కోర్టు/ఆర్ఓఆర్ సమస్యలు 21, సర్వే, రీ-సర్వే 32, దేవాదాయ, వక్ఫ్ భూములు 4 దరఖాస్తులందాయని కలెక్టర్ తెలిపారు.

పీజీఆర్ఎస్‌లో స్వీకరించిన కొన్ని వినతులు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో బస్ షెల్టర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు వినతిని కలెక్టర్ కు సమర్పించారు. బండిఆత్మకూరు మండలం చిన్న దేవలాపురం గ్రామానికి చెందిన పక్కీరు హుస్సేన్, సర్వే నం. 573/దీలోని 10 ఎకరాల భూమిని ఆన్‌లైన్ చేసి పాసుబుక్కులు మంజూరు చేయాలని కోరారు.నంద్యాల మండలం ఇందిరానగర్‌కు చెందిన సిరిగిరి వెంకట రమణబాబు, తన భూమి (సర్వే నం. 1359/1, 1.66 ఎకరాలు)కు దారి అడ్డుకుంటున్నారని, దారి చూపించాలని విజ్ఞప్తి చేశారు. మహానంది మండలం బిల్లాలాపురం గ్రామానికి చెందిన దందిబోయిన శివ, రీ-సర్వే తర్వాత తన భూమి (సర్వే నం. 78, 1.25 సెంట్లు)పై ఇతరుల పేర్లు నమోదయ్యాయని, రికార్డులు పరిశీలించి న్యాయం చేయాలని కోరారు.

# 100 రోజుల ఉచిత ఆన్‌లైన్ యోగా తరగతులకు విస్తృత ప్రచారం

**ప్రతి ఒక్కరికీ యోగా క్లాసుల లింక్ షేర్ చేయాలని ఆదేశం**

**రోజుకు ఆరు సెషన్లతో యోగా కార్యక్రమం**

**పీజీఆర్ఎస్ వేదికల్లో ఆయుష్ మెడికల్ క్యాంపులు నిర్వహణ -జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి**




**నంద్యాల బ్యూరో, మే 04( రిపబ్లిక్ న్యూస్):** అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా పురస్కరించుకుని 100 రోజుల ఉచిత ఆన్‌లైన్ యోగా తరగతులకు విస్తృత ప్రచారం చేపట్టాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత ప్రభుత్వ ఆయుష్ మంత్రిత్వ శాఖ మరియు మొరార్జీ దేశాయ్ నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ యోగా సంయుక్తంగా నిర్వహిస్తున్న 100 రోజుల ఉచిత ఆన్‌లైన్ యోగా తరగతుల గురించి విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు మరియు సాధారణ ప్రజలకు ఈ తరగతుల లింక్‌ను విస్తృతంగా షేర్ చేసి, ఎక్కువ మంది పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే మొదటి 14 రోజుల లైవ్ యోగా సెషన్లు ప్రారంభమయ్యాయని తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6, 7, 8 గంటలకు మరియు సాయంత్రం 4 నుంచి 7 గంటల మధ్య మూడు సెషన్లు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఒక్కో సెషన్ 45 నిమిషాల పాటు కొనసాగుతుందని, ఈ కార్యక్రమాన్ని 'హాబిల్డ్ హెల్త్ టెక్' సంస్థతో కలిసి నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే, మండల మరియు జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజా ఫిర్యాదుల విభాగం పిజిఆర్ఎస్ కార్యక్రమాల్లో ఆయుష్ విభాగం ద్వారా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, సిద్ధ వంటి సంప్రదాయ వైద్య విధానాల ద్వారా ప్రజలకు చికిత్స అందించడంతో పాటు అవగాహన పెంచాలని సూచించారు. నంద్యాల పట్టణంలో ఈ వైద్య సేవలు ఇప్పటికే అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కెమికల్ మందుల వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాలను తగ్గించేందుకు సంప్రదాయ వైద్య విధానాలపై ప్రజల్లో నమ్మకం పెంపొందించడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రస్తుతం అధికంగా కనిపిస్తున్న మెడ, నడుము, మోకాళ్ల నొప్పుల నివారణలో ఆయుర్వేద తైలాలు ప్రయోజనకరమని వివరించారు. కర్పూర తైలం, మహానారాయణ తైలం, పిండ తైలం, సహచరాది తైలం వంటి ఔషధ తైలాల వినియోగంతో నొప్పుల నుండి ఉపశమనం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. వీటి వినియోగంతో పాటు యోగా సాధన చేయడం ద్వారా దీర్ఘకాలికంగా ఆరోగ్యం మెరుగుపడుతుందని చెప్పారు. ఈ తైలాలు ప్రభుత్వ సరఫరా ద్వారా అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు.పీజీఆర్ఎస్ వేదికల్లో ఆయుష్ మెడికల్ క్యాంపులు నిర్వహించాలని ఆయుష్ మెడికల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# మే నెలంతా విద్యార్థులకు స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపులు

**8 నుంచి 16 ఏళ్ల విద్యార్థులకు ప్రత్యేక క్రీడా శిక్షణ**

**జిల్లాలోని పలు కేంద్రాల్లో విభిన్న క్రీడల్లో కోచింగ్**

**శిక్షణకు హాజరయ్యే వారికి డైట్, స్నాక్స్ సదుపాయం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**




**నంద్యాల బ్యూరో, మే04 ( రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలోని విద్యార్థులలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు మే 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు సమ్మర్ కోచింగ్ క్యాంపులు2026 నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో సమ్మర్ కోచింగ్ క్యాంప్ పోస్టర్‌ను ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, 8 నుంచి 16 సంవత్సరాల మధ్య వయస్సు గల విద్యార్థుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమలోని ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. జిల్లాలోని నంద్యాల స్పోర్ట్స్ కాంప్లెక్స్, రామకృష్ణ డిగ్రీ కళాశాల, టేక్కి మున్సిపల్ హైస్కూల్‌తో పాటు అన్ని మండల కేంద్రాల్లో వాలీబాల్, కబడ్డీ, ఫుట్‌బాల్, బాక్సింగ్, ఖో-ఖో, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ వంటి క్రీడలలో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల వరకు కోచింగ్ నిర్వహిస్తారని చెప్పారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులకు చిక్కీ, స్నాక్స్, ఎనర్జీ డ్రింక్స్ అందించబడతాయని, ప్రతి క్రీడాకారుడికి డైట్ ఛార్జీలుగా రోజుకు రూ.10 ఇవ్వబడుతుందని తెలిపారు. కోచింగ్ సెంటర్ల నిర్వహణకు ప్రభుత్వం ప్రతి కేంద్రానికి రూ.10,000 ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ నిధులను క్రీడా సామగ్రి కొనుగోలు, కోచ్‌ల గౌరవ వేతనాలు మరియు ఇతర ఖర్చులకు వినియోగించాల్సిందిగా సూచించారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థుల వివరాలు, వారి తల్లిదండ్రుల ఫోన్ నంబర్లను సక్రమంగా సేకరించి ఆర్ టి జి ఎస్ అందజేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే విద్యాశాఖ, గిరిజన సంక్షేమ శాఖ మరియు హాస్టల్ వార్డెన్లతో సమన్వయం చేసుకుని ఎక్కువ మంది విద్యార్థులు ఈ శిబిరాల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలకు నాణ్యమైన శిక్షణ అందేలా కోచ్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. కార్యక్రమం చివరలో సమ్మర్ కోచింగ్ క్యాంప్ పోస్టర్‌ను విడుదల చేశారు.




# జలధార - జలహారతి పనులకు వేగం పెంచాలి

**మంజూరైన పనులన్నీ క్షేత్రస్థాయిలో పూర్తి చేయాలని ఆదేశం**

**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, మే04( రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో అమలవుతున్న జలధార - జలహారతి కార్యక్రమ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో సంబంధిత అధికారులతో కార్యక్రమ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జలధార - జలహారతి కార్యక్రమ అమలులో వేగం పెంచడంతో పాటు, ప్రతి పని క్షేత్రస్థాయిలో పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని 330 చెరువులు, 191 గ్రామాలకు సంబంధించిన ట్యాంక్ ప్లాన్లు పూర్తయ్యాయని వెల్లడించారు. ఇంకా సుమారు 2,500 స్ట్రక్చర్లను పరిశీలించాల్సి ఉందని, అవి పూర్తయిన తర్వాతే విలేజ్ ప్లాన్లు అప్లోడ్ అవుతాయని స్పష్టం చేశారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమయానికి కేటాయించిన ప్రతి పని క్షేత్రస్థాయిలో అమలు కావాలని, సంబంధిత అధికారులు గ్రామస్థాయికి వెళ్లి ఫోటోలు, జియో కోఆర్డినేట్లు సేకరించి యాప్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. కొలిమిగుండ్ల మండలం హనుమంతుగుండం చెరువు పరిధిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద సుమారు 18 కిలోమీటర్ల కాలువ పనులు జరుగుతున్నాయని తెలిపారు. అందులో 14.5 కిలోమీటర్లకు అనుమతులు లభించగా, మిగిలిన 3.5 కిలోమీటర్ల పనులకు సంబంధించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com